

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
మంగళవారం | 25 నవంబర్ 2025
పేజీలు 8



# ఎవరి "సంతకం" వారిదే

**-వైసిపి కోటి సంతకాలలోనూ వారే టిడిపి సంస్థ గతాల్లోనూ వారే**

**-గోపీల దెబ్బకు ఘోర పరాభవం తప్పదా**

**-ఇలాంటి రాజకీయాలు నభూతో నా భవిష్యత్ అంటున్న తెలుగు తమ్ముళ్లు**

రాజకీయాలలో గెలుపోటములతో పాటు జంపింగ్‌లు షరా మామూలే. అయితే పెద్దపెద్ద నాయకులు పార్టీలు మారినప్పుడు వారితో పటు కార్యకర్తలు కూడా మారడం సహజం.అయితే బడా నాయకులు పరిస్థితి ఏమో తెలియదు కానీ గ్రామస్థాయిలో టిడిపి అధికారంలోకి వచ్చాక పార్టీ మారిన చాలామంది పూర్వ వైసిపి గ్రామ నాయకులు కోవర్టు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయారని తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




2లో



# మీ సంక్షేమం మా లక్ష్యం

**-రైతును రాజుగా చేయడమే మా ధ్యేయం,,,**

**-వ్యవసాయం లాభ సాటిగా చేసేందుకు ప్రత్యేక చర్యలు,,**

**-మంచి ప్రభుత్వం - రైతన్నకు నేస్తం....**

**-రైతులకు అండగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు**

**-ప్రతి రైతుకు పెట్టుబడి సాయంతో పాటు మద్దతు ధర కల్పిస్తాం..**

**-తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు నియోజకవర్గ చమర్తి జగన్ మోహన్ రాజు**

**రాజంపేట రూరల్,మేజర్ న్యూస్** రైతుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి

మిగతా 2లో



# భూ కబ్జాదారుల చూపు.. దేవుడి మన్యం స్థలాల వైపు!

**-నేతల అండదండలతో.. దర్గాగా పీర్ల కొట్టం స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు**

**-అడ్డుకున్న ముస్లిం మైనార్టీ నాయకులు**

**రాజంపేట, మేజర్ న్యూస్:** అనాది నుండి వస్తున్న సాంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. అయితే మారుతున్న కాలానగుణంగా డబ్బు సంపాదనే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని తరతరాల నుండి వస్తున్న సంప్రదాయాలు మరుగున పడే ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పడంలో సందేహం లేదు. ఇందుకు నిదర్శనమే రాజంపేట మండల కేంద్రంలోని పెద్ద కారంపల్లి గ్రామపంచాయతీలో ఉన్నటువంటి మునక్కాయ పల్లెలో గత కొన్ని సంవత్సరాల నుండి ముస్లిం, మైనార్టీలు ఎంతో భక్తి భావంతో హిందూ, ముస్లిం సోదరులందరూ ఎంతో పవిత్రంగా సోదర భావంతో ఐక్యమత్యంగా ప్రతి సంవత్సరం జరుపుకునే పండుగ

మిగతా 2లో









# మాజీ ఎమ్మెల్యే రాజకీయం చేస్తున్నారు

*** మీ కార్యకర్త అని గుర్తుందా శ్రీకాంత్ రెడ్డి**

*** రాంప్రసాద్ రెడ్డి అంటే నాకు అభిమానం**

*** నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఉరుకోం**

*** స్థలం విషయంలో తహసీల్దార్‌కు ఎటువంటి సంభందం లేదు**

*** పభుత్వం నుంచి వచ్చిన నష్టపరిహారం కూడా తీసుకున్నారు**

*** మీడియా సమావేశంలో షబ్బీర్**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని సర్వే నెంబరు 885లోని పట్టా భూమిలో మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి రాజకీయం చేస్తున్నారని స్థల యాజమాని షబ్బీర్ పేర్కొన్నారు. సోమవారం నాడు మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 885 సర్వే నెంబరులో ఉన్న 6.98 ఎకరాలు మా తాత ముత్తాతలది అని గుర్తు చేశారు. నేను వైసిపి కార్యకర్తగా 23వ వార్డులో ఏజెంట్ గా పనిచేశానని తెలిపారు. నేను శ్రీకాంత్ రెడ్డి మనిషి అయినప్పటికీ నాపై బురద చల్లడం చాలాబాధకరం

మిగతా 2లో

## నీటి సమస్య తీర్చిన మట్లీ సర్పంచ్



**వీరబల్లి, మేజర్ న్యూస్:** మండలంలో మట్లి పంచాయతీలో గంగాపురంలో త్రాగునీరు సమస్య తీర్చిన మట్లి సర్పంచ్ సోమార్పు నాగార్జున చారి. ఈ గ్రామంలో ఉన్న ప్రభుత్వ త్రాగునీరు స్కీం బోరుచెడిపోవడం జరిగింది. గ్రామస్తులు ఈ విషయాన్ని సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఆయన స్పందించి సోమవారం వెంటనే స్కీమ్ బోర్ రిపేరు చేయించి నీటి సమస్యను చేర్చడం జరిగింది. గంగాపురం ప్రజలు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విధి తమ బాధ్యత అని చెప్పారు. ప్రజల సమస్యలు తీర్చడమే సర్పంచ్ దేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రాజకీయం చేస్తున్నారు



**(మొదటి పేజీ తరువాయి)** అన్నారు. ఈ స్థలం విషయంలో గతంలో అనేక పర్యాయములు శ్రీకాంత్ రెడ్డికి విన్నవించడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో 885-3 సర్వే నెంబర్ లో గతంలో రాయచోటి తహసీల్దార్ గా పనిచేసిన సుబ్రమణ్యం రెడ్డికి మామూళ్లు ఇచ్చి 1.31 ఎకరాలకు ఎటువంటి రికార్డులు లేకున్నా ఆన్ లైన్ చేసినది గుర్తుందా శ్రీకాంత్ రెడ్డి అని ప్రశ్నించారు. 23వ వార్డులో కాంగ్రెస్ ఏజెంట్ గా పనిచేసింది తెలియదా శ్రీకాంత్ రెడ్డి అని ప్రశ్నించారు. అంతే కాకుండా మీ కార్యకర్త అని గుర్తుందా అని ప్రశ్నించారు. 1935 సంవత్సరం నుంచి డాక్యుమెంట్లు, ఆర్ హెచ్ పేజిలో మా ముత్తాతల పేర్లు ఉన్నా కూడా నాపై వైసిపి నాయకులు బురద చల్లుతున్నారని పేర్కొ న్నారు. అడంగల్ లో మా పేర్లు ఉన్నాయని అదే విధంగా మా తాత ఇమాంసాబ్ అనే దానికి ఊరి ప్రజలు ఇచ్చిన పంచనామా కూడా ఉన్నాయని తెలిపారు.ఎవ్వరైనా ఎప్పుడైనా వచ్చి నా రికార్డులను తనిఖీ చేసుకోవచ్చునని ఆయన సవాల్ విసిరారు. నేను 20 సంవత్సరాలు కోర్టులో పోరాడిన అనంతరం డిఆర్వో కోర్టు నాకు ఇంజెక్షన్ ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు. కోర్టు ప్రకారం నా స్థలంలోకి నేను ప్రవేసిస్తే ఎవ్వరికైనా ఇబ్బందా అని ఆయన ప్రశ్నించారు. ఈ స్థలం విషయంలో తహసీల్దారు ఎటువంటి సంబంధం లేదన్నారు. డిఆర్వో కోర్టు ఆదేశాల మేరకు నాకు ఆన్లైన్ చేశారని ఆయన గుర్తు చేశారు. ఇకపోతే మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అంటే నాకు చాలా అభిమానం తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపార పరంగా నాకు ఆయనకు చాలా సంబంధాలు ఉన్నాయన్నారు. అంత మాత్రానా నా స్థలం విషయంలో రాంప్రసాద్ రెడ్డి సంబంధం ఉన్నదని చెప్పడం వాస్తవం కాదన్నారు. అదే విధంగా ఈ స్థలం లో గతంలో రింగ్ రోడ్డుకు వేయడం జరిగిందని, అందుకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం కూడా రావడం జరిగిందన్నారు. ఈ పరిహారాన్ని సైపుల్ల కూడా తీసుకున్నారని తెలిపారు. అంతే కాకుండా గత 20 సంవత్సరాల నుంచి ఈ స్థలాన్ని బాడుగకు ఇచ్చి బాడుగ కూడా తీసుకున్నారని తెలిపారు. ఈ స్థలం నుంచి పొందిన లబ్దిని కక్కిస్తానని తెలిపారు. ఈ స్థలం నాది కాదని నిరూపిస్తే ఎమి పరిహారం ఇవ్వమన్నా ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మీ సంక్షేమం మా లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**జగన్మోహన్ రాజు తెలియజేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని ప్రతి ఎకరాకు నీరు అందించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. సోమవారం రాజంపేట మండలం, వరదయ్యగారి పల్లె గ్రామం నందు పర్యటిస్తూ రైతన్న సేవలో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధారిత పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని,ఏ పంటకు ఎటువంటి ఎరువులు వాడాలనేది అధికారులు రైతులకు సూచించాలనీ, రైతులకు సంబంధించి భూ సమస్యలు,పంట సమస్యలు, ఇతర ఏ సమస్యలు ఉన్న వెంటనే స్పందించి వారి సమస్యలు తీర్చాలని, రైతుల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, గత ప్రభుత్వం కంటే అధికంగా రైతులకు పెట్టుబడి సాయంతో పాటు మద్దతు ధర కల్పిస్తున్నామని, రైతును రాజుగా చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మేడికొండ రవికుమార్ నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు,కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,మండల క్లస్టర్ ఇంచార్జ్ సతీష్ చౌదరి,కేసి చౌదరి,ఎంపీటీసీ నాగార్జున,రమణ పాలేటి, పెద్దయ్య నాయుడు వ్యవసాయ శాఖ అధికారులు,రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎవరి "సంతకం" వారిదే

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** అదేదో సినిమా లో డైలాగ్ లాగా స్మశానంలో ముగ్గు ఉండదు రాజకీయ నాయకులకు సిగ్గు ఉండదు అని డైలాగ్‌ను కొందరు నాయకులు స్పష్టంగా ఉదాహరణగా కనిపిస్తున్నారు. వైసీపీ నుంచి టిడిపిలోకి రావడం, గ్రామాలలో అవసరాల కోసం వారిని ప్రోత్సహించడం, పార్టీ బలోపేతానికి కొందరు అవసరం ఉంటుందని టిడిపి పార్టీలో చేర్చుకోవడం, స్థానిక అవసరాల కోసం వారికి అందలం కట్టబెట్టడంతో టిడిపి పరిస్థితి కొన్ని నియోజకవర్గాల్లో ఉన్నదీ పోయింది, ఉంచుకున్నది పోయింది అన్నట్లు పరిస్థితి తయారయింది. గ్రామాలలో వలస నాయకులను ప్రోత్సహించడంతో పాత టిడిపి పరేషాన్ అవుతూ టిడిపి కార్యక్రమాలకు దూరమవుతుంది. అయితే నమ్మితెచ్చుకున్న వలస నాయకులు అయినా నమ్మినవారికి నమ్మకంగా పనిచేస్తున్నారు అంటే వారు చేస్తున్న పనులు చూస్తుంటే రాజకీయం ఎంత దిగజారిపోయిందో స్పష్టంగా అర్థమవుతుంది. వైసీపీ నుంచి టిడిపిలోచేరి సమస్తాగతంగా అందులో పదవుల కోసం పోటీపడుతూ ఇటీవల వైసిపి ప్రభుత్వ వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలలో బహిరంగంగా పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా సంతకాలు చేసే పరిస్థితికి వలస నాయకులు వచ్చారంటే పరిస్థితి ఏంటో విద్యార్థులు చేసుకోవచ్చు. పార్టీ బలోపేతం కోసం బలంగా ఉన్నారని వైసీపీలో ఉన్న వారిని టిడిపిలో చేర్చుకుంటే వారు బలంగా తయారు కావడం మానేసి ఇక్కడ బలంగా ఉన్న టిడిపి కార్యకర్తల మనోధైర్యం పై దెబ్బకొడుతూ బలహీనపరిచేలా వ్యవహరిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరే నాయకుల వల్ల రేపు తిరిగి వైసీపీ పార్టీ అధికారంలోకి వస్తే టిడిపిని నిర్మొహమాటంగా వదిలేస్తారని, మరి ఒకే పార్టీని నమ్ముకుని రాజకీయాలు చేస్తున్న వారి పరిస్థితి ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

### స్థానిక ఎన్నికల్లో కొంప కొల్లేరే!

స్థానిక ఎన్నికల్లో గోపీలను నమ్ముకుని ఎన్నికలకు వెళ్తే మాత్రం కూటమి కొంపకొల్లేరే అని పలువురు తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేవలం తమ పబ్బం గడుపుకోవడానికి, అటు వైసీపీకి మేలు చేయడానికి మాత్రమే పార్టీలు మారారని, నిజానికి వైసీపీ నుంచి వచ్చిన కొందరికి టిడిపిలో పెద్దపీట వేస్తున్నారని, ఒకవేళ వారు నిజంగా చిత్తశుద్ధితో టిడిపిలో పనిచేసే వ్యక్తులు అయితే వారిని అందలం ఎక్కిస్తే తప్పు లేదని, కానీ టిడిపిలో కొనసాగుతూ వైసిపి కార్యక్రమాల్లో పాల్గొంటూ, ఇక్కడి సమాచారాన్ని అక్కడికి చేరవేస్తూ, ఇక్కడ టిడిపి అసలైన కార్యకర్తలపై కారాలు మిరియాలు నూరుతూ కూటమి ప్రభుత్వంపై సొంత కార్యకర్తలే అసహ్యించుకునేలా వ్యవహారాలను నడిపిస్తే మాత్రం స్థానిక ఎన్నికల్లో బొక్క బోర్లా పడడం ఖాయమని, ఇప్పటికే గత ఎన్నికల్లో కూటమి గెలుపు కోసం పనిచేసిన చాలామంది గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పుతూ సొంత పార్టీలపైనే అసంతృప్తితో ఉన్నారంటే రానున్న కాలంలో అటు సొంత కార్యకర్తలను పోగొట్టుకొని, ఇటు వలస వచ్చిన వారు తిరిగి వారి సొంత గూటికి చేరుకుంటే మాత్రం కూటమి కుదేలవ్వడం ఆపడం ఎవరి తరం కాదని పలువురు తెలియజేస్తున్నారు. మొత్తానికి టిడిపిలో ఉంటూనే టిడిపి పై వ్యతిరేకంగా సంతకాల సేకరణలో కూడా పాల్గొంటున్న కోవర్టులపై దృష్టి సారించుకుంటే భవిష్యత్తులో ఎన్ని కోట్లు ఖర్చుపెట్టిన గెలుపు మాత్రం దక్కే అవకాశం లేదు అని స్పష్టంగా అర్థం అవుతుంది. ప్రస్తుతం టిడిపిలో కొనసాగుతున్న వలస నాయకుల పరిస్థితి ఎవరి సంతకం వారిదే లోపల మాకు ఉన్న ప్రేమతో వైసీపీ కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొంటాం, ప్రస్తుతం టిడిపిలో ఉన్నాం కాబట్టి టీడీపీ కార్యక్రమాల్లో పాల్గొంటాం మా రాజకీయం ఇంతే మా తీరు ఇంతే అంటున్న నకిలీ నాయకులపై ఇప్పటికైనా కూటమి పార్టీ నాయకులు దృష్టి సారిస్తే కనీసం గౌరవప్రదమైన సీట్లు సాధించే అవకాశాలైన ఉంటాయని జరుగుతున్న వ్యవహారాలు స్పష్టం చేస్తున్నాయి.

## తనపై అనుచిత పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోండి

**- పోలీసులకు శ్రీరామ్ చినబాబు ఫిర్యాదు**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పిపిపి విధానంపై ఇటీవల తాను ఓ ఛానల్ నందు ఇచ్చిన ఇంటర్వ్యూని ఆధారంగా చేసుకుని వైఎస్ఆర్సిపికి చెందిన కొంతమంది నాయకులు సోషల్ మీడియా వేదికగా తనపై అనుచిత పోస్టులు పెడుతున్నారని,వారిపై కఠినచర్యలు తీసుకోవాలని మదనపల్లె టూటౌన్ పోలీసులకు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిపిపి విధానం,గతంలో వైఎస్సార్సీపీ అవలంబించిన విధానాలపై తాను ఆ ఇంటర్వ్యూలో వెల్లడించానన్నారు.దీంతో తనపై వైసిపి నాయకులు అసభ్యకర రీతిలో పోస్టులు పెడుతున్నారని ఆరోపించారు.మాజీ మంత్రి పెద్దిరెడ్డి,తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అనుచరులు ఈ పోస్టులు పెడుతున్నట్లు ఆయన అనుమానం వ్యక్తం చేశారు.కావున సోషల్ మీడియాలో తనపై అనుచిత పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాడు.దీనిపై సీఐ రాజారెడ్డి స్పందిస్తూ పోస్టులు పెట్టిన వారి గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా సోషల్ మీడియాలో అసభ్యకర,అనుచిత పోస్టులు పెడితే వారి ఖాతాను బ్లాక్ చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి యాళగిరి దొరస్వామి నాయుడు,తెలుగుయువత నాయకులు మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## బి.కొత్తకోట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

**- అవినీతి ఆరోపణలపై విచారణ**

**- స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డి.ఐ.జి రామలక్ష్మి పట్నాయక్**

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ రాష్ట్ర కమిషనర్,ఐజి ఆదేశాల మేరకు బి.కొత్తకోట సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సోమవారం కడప డి.ఐ.జి రామలక్ష్మి పట్నాయక్ విచారణ చేపట్టారు.ప్రజల వద్ద నుండి అధిక మొత్తంలో డాక్యుమెంట్ రైటర్లు 1% డబ్బులు వసూలు చేస్తున్నారని,స్టాంపులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని వచ్చిన ఫిర్యాదులు వాస్తవమేనని డిఐజి తెలిపారు.అధిక ధరలకు స్టాంపుల విక్రయాలు చేస్తున్న నలుగురు స్టాంప్ వెండర్లను డి.ఐ.జి రామలక్ష్మి పట్నాయక్ సస్పెండ్ చేశారు.సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వస్తున్న ప్రజలపై సబ్ రిజిస్టర్ వెంకటేశ్వర్లు దురుసుగా ప్రవర్తిస్తున్నారని డీ.ఐ.జీకి ప్రజలు ఫిర్యాదు చేశారు.ప్రజలు మధ్యవర్తుల ద్వారా కాకుండా ఐ.జి.ఆర్.ఎస్ పోర్టల్ నందు స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని డి.ఐ.జి సూచించారు.సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులు ఎవరు విధులు నిర్వహించకూడదని,కేవలం సిబ్బంది ద్వారా మాత్రమే రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగించాలని ప్రజలకు డి.ఐ.జి రామలక్ష్మీ పట్నాయక్ సూచించారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పెద్ద ఎత్తున జరిగిన అవినీతిపై దినపత్రికల్లో వచ్చిన కథనాలకు ఎట్టకేలకు స్పందన లభించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## భూ కబ్జాదారుల చూపు.. దేవుడి మన్యం స్థలాల వైపు!

**(మొదటి పేజీ తరువాయి)** మొహరం పండుగ.అయితే కొన్ని సంవత్సరాల క్రితం కుటుంబ పోషణకు సొంత ఊరుని వదిలి వలస వెళ్లి ఇతర ప్రాంతాలలో స్థిరపడినారు. అయితే పుట్టిన ఊరు పై ఉన్నటువంటి మమకారంతో గ్రామంలో జరిగే మొహరం, రంజాన్ వంటి పండగలకు వచ్చి వెళుతూ ఉంటారు. ఇదే అదునుగా భావించిన ఆ గ్రామానికి చెందిన కొంతమంది భూ కబ్జాదారులు రాజకీయ నేతల అండదండలతో తరతరాలుగా వస్తున్న సాంప్రదాయ స్థలాన్ని మంట గలిపే విధంగా భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. సోమవారం కొంతమంది భూ కబ్జాదారులు జెసిబి యంత్రంతో ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ముస్లిం మైనార్టీ నేతలకు దృష్టికి వచ్చిన వెంటనే స్థానిక తాసిల్దార్ పీర్ మున్ని దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయమై తాసిల్దార్ వెంటనే స్పందించి పీర్ల కొట్టం స్థలాన్ని ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇదే కాకుండా మైనార్టీ మత పెద్దలు త్వరలోనే జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలియజేశారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## -జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తోపాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలోరాయచోటి ఆర్డీవో శ్రీనివాస్,జిఎస్‌డబ్ల్యుఎస్ లక్ష్మీపతి, సర్వే, ఏడి భరత్ కుమార్ ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్,నియోజకవర్గ, మండలస్థాయి ప్రత్యేక అధికారులు వారికి కేటాయించినమండలాలను, గ్రామాలను పర్యటించి అక్కడి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.జిల్లా,మండల, గ్రామ స్థాయిలలో సమస్యలపై పూర్తి అవగాహన అధికారులు కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలోని ఆయా శాఖల అధికారులు వారికి కేటాయించిన లక్ష్యాలను చేరుకునే విధంగా అధికారులు క్రమశిక్షణతో పని చేయాలని తెలిపారు.జిల్లాలో డిసెంబర్ 3 వరకు వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున రైతులకు, ప్రజలకు అప్రమత్తం చేసి ఇలాంటి ప్రాణ పంట నష్టం జరగకుండా చూడాలని వారికి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు.

**అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్**

ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్స్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కి వివిధరకాల అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 27 నుండి గ్రామసభలు

**సంబేపల్లి, మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీకి సంబంధించి నవంబర్ 27 నుండి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటసుబ్బారెడ్డి, ఏపీవో రెడ్డి జవహర్ సోమవారం తెలిపారు. 20వ విడత సామాజిక తనిఖీ గ్రామ సభల షెడ్యూల్ ప్రకటించారు . నవంబర్ 27 నాగిరెడ్డి గారి పల్లి, చిన్నబిడికి డిసెంబర్ 1 రెడ్డివారిపల్లి, డిసెంబర్ 3 అదవి కమ్మపల్లి ,డిసెంబర్ 8 పెద్ద బిడికి ,శెట్టిపల్లి డిసెంబర్ 12 దుద్యాల, గురిగింజ కుంట, డిసెంబర్ 16 ప్రకాష్ నగర్ కాలనీ, డిసెంబర్ 17 రౌతు కుంట, డిసెంబర్ 19 సంబేపల్లి, డిసెంబర్ 23 సోమవరం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాజిక తనిఖీలో భాగంగా ప్రతి వర్క్ ఐడిని పరిశీలించి నమోదు చేస్తామన్నారు . కూలీల వివరాలు తెలుసుకొని ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తారని తెలిపారు .వివరాల సేకరించిన అనంతరం నిర్దేశించిన తేదీన గ్రామసభలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఉపాధి సిబ్బంది కూలీలు సామాజిక సిబ్బందికి సహకరించాలని తెలిపారు.

# నిండుకుండలా ఎల్లమ్మరాజు చెరువు : కనపడని ఇరిగేషన్ అధికారి



**చిట్వేలి, మేజర్ న్యూస్:**ఇటు మధ్య కురిసిన తుఫాను ప్రభావంతో వర్షం కురిసిన విషయం అందరికీ తెలిసిందే అప్పుడే ఎల్లమ్మ రాజు చెరువు అలుగు పొల్లింది. ఉమ్మడి కడప జిల్లాలో అతిపెద్ద రెండవ చెరువుగా పిలువబడే ఎల్లమ్మరాజు చెరువు అలుగు పొంగి పొర్లుతుంది. నిండుకుండలా చెరువు దర్శనమిస్తుంది. గత మూడు రోజుల నుండి చిట్వేలి మండల వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో తుఫాను ప్రభావంతో సాగిన వంకలు వాగులు మరలా ఈ వర్షానికి సాగుతున్నాయి. చెరువు అందాలను చూసేందుకు సాయంత్రం వేళలో ప్రజలు వెళుతున్నారు. మేఘాలు చెరువుపై ఉన్నట్టుగా చెరువు దర్శనమిస్తుంది. ఆ అందాలను చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చెరువు నిండితే ముఖ్యంగా ఆనందపడే రైతు చెరువు అలుగును చూసేందుకు సోమవారం ,సాయంత్రం చాలామంది అక్కడికి చేరుకొని దృశ్యాలను తిలకించారు. ఇంకా ఈ నెల ఆఖరి వరకు వర్షాలు కురిసే అవకాశం ఉంది అన్నట్లుగా వాతావరణ శాఖ తెలియజేస్తుంది. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు ఎలాంటి జాగ్రత్తలు ప్రజల పట్ల తీసుకుంటారో వేచి చూడాల్సిందే మండలం చుట్టుపక్కల చెరువులు చిన్నపాటివి కూడా ఉన్నాయి. కుంటలు ఎక్కువ శాతం ఉన్నట్లు సమాచారం. వర్షాలను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి విధివిధానాలపై ప్రజలకు తెలియజేస్తారు అధికారులు తెలియాల్సి ఉంది. సంబంధిత ఇరిగేషన్‌శాఖ మండలంలో ఉన్న అధికారి మండలంలో ఎప్పుడే కానీ కనపడిన దాఖలాలు లేవని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం విపత్తులు సంభవించినప్పుడు చెరువులను పరిశీలించేందుకు ప్రత్యేక అధికారి చిట్వేలి మండలానికి వచ్చి ఎల్లమ్మరాజు చెరువును ఆ పరిసర ప్రాంతాలను పరిశీలించి వెళ్లారు. కానీ ఇక్కడే విధులు నిర్వహించాల్సిన ఇరిగేషన్ శాఖ అధికారి ఎక్కడ కానీ కనపడదు లెక్కల్లో ఆయన ఉన్నట్లే తప్ప ఆ కార్యాలయం చూస్తే ఎప్పుడూ తాళం వేసే ఉంటుంది. అలా అనుకుంటే కనీస ప్రధాన కార్యాలయాల వద్దకు వచ్చి సంబంధిత అధికారులతో ఉన్నాడా అనుకుంటే అది కూడా లేదు అధికారిని మేము ఎప్పుడూ చూడలేదు అన్న మాట వినపడుతుంది. చెరువులో అన్న పదంలోనే ఆ శాఖకు ఎంతో బాధ్యత ఉంది. కానీ అధికారి కనపడకపోవడం పలు విమర్శలకు దారితీస్తుంది. ఇకనైనా శాఖకు సంబంధించిన ఉన్నత స్థాయి అధికారులు చొరవ చూపి స్థానికంగా ఉన్న ఇరిగేషన్, కార్యాలయాన్ని తెరిపించి అధికారిని ఇక్కడ ఉండేలా చర్యలు తీసుకోవాలని చిట్వేలి మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం : తహసిల్దార్ స్పందన




**చిట్వేలి, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన సమస్యలకు పరిష్కరిస్తామని నిర్బంధనలకు లోబడి ఉన్న సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని చిట్వేలి తహసిల్దార్ స్పందన, వెల్లడించారు. సోమవారం, తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. పలువురు సమస్యలపై తాసిల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఇంటి స్థలాలు లేని నిరుపేదలు ఎందరో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఆ విషయంపై క్షుణ్ణంగా ఆరా తీసిన తహసిల్దార్ సమస్యకు పరిష్కారం చూపే విధంగా కృషి చేస్తామని వేదికకు విచ్చేసిన ఆ మహిళకు ఆమె భరోసా ఇచ్చింది. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేసిందన్నారు. ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు ఈయొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేస్తామని సందర్భంగా వెల్లడించారు. ఆ మహిళకు ఇంటి పట్టా గత ప్రభుత్వంలో ఇచ్చారని మరలా తిరిగి తీసుకున్నారని స్థలం చూపలేదని ఇప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇండ్లు నిర్మించుకునేందుకు అవకాశం ఇచ్చిన గడువు ఎక్కడ పూర్తయిపోతుందోనన్న బాధతో ఆ మహిళ పరిష్కార వేదికకు తెలియజేయడం జరిగిందని తాసిల్దార్ వివరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో భాస్కర్, ఆర్ ఐ నిఖిల్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం వారోత్సవాలు

**సుండుపల్లి మేజర్ న్యూస్:** ఆర్ఎస్కే సిబ్బంది వారు అందరూ కూడా ఈనెల 24వ తేదీ నుండి 29వ తేదీ వరకు అనగా (సోమవారం నుండి శనివారం)వరకు "రైతన్న మీకోసం వారోత్సవాలు"అనే ప్రభుత్వ కార్యక్రమం అన్ని రైతు సేవా కేంద్రాలలో ని,అన్ని గ్రామాలలో మీకు కేటాయించిన టీమ్లువారీగా పాల్గొని, ఈ కార్యక్రమంలో మీ టీం సభ్యులు, మీ గ్రామంలో ఉన్న ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొని ప్రతి ఒక్క రైతు కుటుంబాన్ని సందర్శించి ప్రభుత్వం ద్వారా అందించిన వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ప్రభుత్వ పథకాలను తెలియపరుస్తూ, మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఇచ్చిన సందేశమును రైతు కుటుంబాలకు చదివి వినిపిస్తూ, ఆ యొక్క లెటర్ ని రైతు కుటుంబమునకు ఇవ్వవలసిందిగా కోరడమైనది. అదేవిధంగా, మన గౌరవ ముఖ్యమంత్రి గారు రైతుల కోసం 5 ముఖ్యమైన పంచ సూత్రాలు కూడా రైతులకు తెలియపరచండి అని ఆదేశించడం జరిగినది. ఈ ఐదు పంచ సూత్రాలు కూడా మీరు రైతులకు క్షుణ్ణంగా వివరించే చెప్పాలని ఆర్ఎస్కే సిబ్బంది వారికి కోరడమైనది. మీరు ప్రతి రైతు కుటుంబానికి కలిసిన తరువాత ఈ టాస్క్ మొత్తం ని 2.0 యాప్‌లో సక్సెస్ఫుల్గా సబ్మిట్ చేయవలెను. అదేవిధంగా కనీసం ఇద్దరూ లేదా ముగ్గురు రైతులతో నీ కూడా చేయించవలెను. పై అధికారుల ఆదేశాల మేరకు ఒక్కొక్క టీము 3 నుండి 4 క్లస్టర్లు కవర్ చేస్తూ రోజుకి 30 క్లస్టర్లు చేసే విధంగా అనగా 90 మంది రైతుల యొక్క వివరాలను యాప్‌లో నమోదు చేయవలసిందిగా తెలియపరచడమై నది. అదేవిధంగా మీగ్రామ పరిధిలో సిబ్బందిని కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేసుకోవలసిందిగా కోరడమైనది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, సిరి కల్చర్ అధికారీ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి, ఆర్. ఎస్. కె సిబ్బంది వారు, టీం సభ్యులు, రైతులు మొదలగు వారు పాల్గొన్నారు.



# పుల్లంపేట మండలంలో కోనమ్మ చెరువుకు జల హారతి



**పుల్లంపేట,మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి మరియు,కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూ పానంద రెడ్డి, ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరవ శ్రీధర్, తెలుగుదేశం నాయకురాలు ముక్కా వరలక్ష్మి కృషిచే ఇచ్చిన మాట ప్రకారం నలబై సంవత్సరాల కలను సాకారం చేస్తూ నలభై రోజుల్లో చెరువుకు నీళ్లు నింపే ప్రయత్నం చేసి చెరువుకి నీళ్లు రప్పించిన శుభ సందర్భంగా కోనమ్మ చెరువుకు జలహారతి ద్వారా గంగమ్మ తల్లికి మొక్కుబడులు తీర్చుకున్నారు. కొత్తపేట గ్రామపంచాయతీ మరియు చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలందరూ చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ రూపానందరెడ్డి ,ముక్కా వరలక్ష్మి,ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ కు ఘన స్వాగతం పలికి జేజేలు పలికి ప్రజలు ఆనందంతో ఉప్పొంగి పోయారు.ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషితో అభివృద్ధి పదంలో నడుస్తున్న రైల్వే కోడూరులో భాగంగా జల శోభతో కళకళలాడు తున్న కోనమ్మ చెరువు మరియు ఇక్కడ వేస్తున్న రహదారులు మా ద్వారా జరగడం చాలా సంతోషంగా ఉందని వ్యక్తం చేశారు.నలబై సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఓ బృహత్తర కార్యం ఈరోజుతో పూర్తయిందని కోనమ్మ చెరువుకు నీరు చేరడం ద్వారా దశాబ్దాల కష్టాలు, ఆశలు తీరి నేటి రోజున రైతుల ఆనందానికి ఈ సందర్భంగా అందరూ హృదయపూర్వకంగా అభినందించారు. రైల్వే కోడూరు అభివృద్ధి పట్ల ఆయన చూపుతున్న నిబద్ధత, కష్టానికి అన్ని వర్గాల ప్రజలు ప్రశంసలు కురిపించారు. ఇరిగేషన్ ఏ.ఈ.ఈ నాగేంద్ర నాయక్ మాట్లాడుతూ కలెక్టర్ నిశాంత్ కుమార్ఆదేశాలమేరకు,ఎస్.ఈ వెంకట్రామయ్య, డి.ఈలువినోద్ కుమార్ మరియు చంగల్ రాయుడు కృషి వల్ల ఇంత త్వరగా పూర్తి చేయ గలిగామని తెలిపారు. తహశిల్దార్ పుల్లారెడ్డి పాల్గొనిపుల్లంపేటమండలంలోఎక్కడైనా చెరువులు, కాలువలు, ఆక్రమణకు గురిచేసి ప్రజలను ఇబ్బంది పెట్టినచో మా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ సుభాష్ రెడ్డి,ఈశ్వర్ నాయుడు, ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు,ప్రస్తుత వైస్ చైర్మన్ చిన్నం శివయ్య, వెంకటసుబ్బయ్య యాదవ్,రంగారెడ్డి, నారాయణ నాయుడు, మారోతుమల్లికార్జున ,కృష్ణారెడ్డి, ఆదినారాయణ రెడ్డి,జీ.కే సుబ్బారెడ్డి, అనపాలచంద్ర, రెడ్డయ్య రెడ్డి, కుప్పాల రామకృష్ణ, మల్లికార్జున,సుధాకర్ రాజు, మునిరాజు,గౌతమ్ రాజు,లక్ష్మణ రాజు,బాలరాజుశివ, రాజారెడ్డి, చవనఅంజి,ఓలేటి వెంకటేష్, మరియు ఎన్డిఏ కూటమి నాయకులు చుట్టుపక్కల గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.



# ప్రతి విద్యార్థి సేవా భావాన్ని అలవర్చుకోవాలి

### ఎన్ఎస్ఎస్ అధికారులు రఘురామయ్య, భాస్కర్




**వీరబల్లి మేజర్‌న్యూస్ :** వీరబల్లి మండలం ప్రతి విద్యార్థి సేవభావాన్ని అలవర్చుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు రఘురామయ్య, భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం స్పెషల్ క్యాంపులో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో మొదటి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అజంతుల్లా మాట్లాడుతు సమాజం పట్ల బాధ్యతతో మెలగాలని స్వచ్ఛందంగా సేవ చేయడానికి ముందుకు రావాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు పిలుపునివ్వడం జరిగింది. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి రఘురామయ్య మాట్లాడుతూ ఇలాంటి స్పెషల్ క్యాంపుల ద్వారా విద్యార్థుల్లో ఐక్యత కలిసిమెలిసి జీవించడం కలిసి చర్చించుకోవడం నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం సేవా భావాన్ని అలవర్చుకోవడంఏర్పడతాయనిప్రతివిద్యార్థి ఇలాంటి కార్యక్రమాలలో విరివిగా పాల్గొని సమాజానికి సేవ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరో ప్రోగ్రాం ఆఫీసర్ సి భాస్కర్ అధ్యాపకులు శ్యాంసుందర్ రెడ్డి చంద్రశేఖర్ చంద్రశేఖర్ రెడ్డి రాధాకృష్ణ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొనడం జరిగింది.




# రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు ఉర్లగడ్డ పాడులో ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని 17 మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటుపరం చేస్తున్నందుకు నిరసనగా కోటి సంతకాల సేకరణరచ్చబండ కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలనుక్షేత్రస్థాయిలో వెళ్లి వివరించేందుకు గ్రామ గ్రామాన రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా కోడూరు మండలం ఉర్లగడ్డ పోడుగ్రామపంచాయతీపరిధిలోనిఅరుంధతివాడ నందు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు కోడూరు మాజీ శాసనసభ్యులు కోడూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొరముట్లశ్రీనివాసులు,కోడూరుమండల వైయస్సార్ కాంగ్రెస్ అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజ రెడ్డి పాల్గొన్నారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలు,అభిమానులుప్రజలుపాల్గొనడం జరిగినదని తెలిపారు.



# అన్నమాచార్య యూనివర్సిటీలో క్వాంటం -సెక్యూర్ స్మార్ట్ గ్రిడ్లపై జాతీయ స్థాయి ఎఫ్‌డిపి ఘనారంభం

### ప్రధాన ఉపన్యాసాలతో మొదటి రోజు విజయవంతం



**రాజంపేట,మేజర్‌న్యూస్** : అన్నమాచార్య యూనివర్సిటీఈఈఈవిభాగం ఆధ్వర్యంలో, జెఎన్టీయూఏ -ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెంటర్ (జెఎన్టీయూఏ-ఎఫ్‌డిసి) స్పాన్సర్‌తో ఐదు రోజుల జాతీయ స్థాయి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ “సెక్యూరింగ్ స్మార్ట్ గ్రిడ్స్ విత్ క్వాంటం-సెక్యూర్ సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ ఫర్ ఎలక్ట్రిక్ వీహికల్స్” నవంబర్ 24, 2025న రాజంపేటలో ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభ కార్యక్రమానికి డా. ఈ. సాయిబాబా రెడ్డి ముఖ్య అతిథిగా, యూనివర్సిటీ ప్రిన్సిపాల్ డా. ఎస్. ఎం. వి. నారాయణ, డా. పి. బాల చెన్నయ్య, మరియు ఎఫ్‌డిపి కోఆర్డినేటర్ డా. ఎస్. వేంకటేశ్వర్ల రెడ్డి పాల్గొన్నారు. వివిధ ఇంజినీరింగ్ కళాశాలల అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొదటి సెషన్‌లో ఐఐటీ తిరుపతి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. విక్రమ్ కుమార్ పూడి స్మార్ట్ గ్రిడ్లలో పెరుగుతున్న సైబర్ ముప్పులు, క్వాంటం కంప్యూటింగ్ వల్ల ఏర్పడే భవిష్యత్ భద్రతా సవాళ్లు, మరియు విద్యుత్ పంపిణీ నెట్‌వర్క్‌లలో అవసరమైన క్వాంటం-రెసిస్టెంట్ ఆల్గోరిథమ్స్ ప్రాధాన్యతపై విస్తృతమైన విశ్లేషణాత్మక ఉపన్యాసం అందించారు. ఈవీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో గ్రిడ్ భద్రత అత్యంత కీలకమని పేర్కొంటూ, “సెక్యూరిటీ అనేది ఇకపైఆప్షన్‌కాదుతప్పనిసరి అవసరం” అని స్పష్టం చేశారు. భవిష్యత్ స్మార్ట్ ఎనర్జీ సిస్టమ్స్ లో క్వాంటం భద్రత అనివార్యమని ఆయన విశదీకరించారు.రెండవ సెషన్‌లో జీఈ సంస్థలో లీడ్ ఇంజనీర్ శివ నాయక్ జరపాల “స్మార్ట్ గ్రిడ్స్ అండ్ ఈవీ ఇంటిగ్రేషన్: కాన్సెప్ట్‌లు, అవకాశాలు మరియు సవాళ్లు” అనే అంశంపై పరిశ్రమ-ఆధారిత ప్రాక్టికల్ జ్ఞానాన్ని పంచుకున్నారు. స్మార్ట్ గ్రిడ్ నిర్మాణం, రియల్-టైమ్ డేటా అనలిటిక్స్,





లోడ్ మేనేజ్‌మెంట్, ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ప్రభావం వంటి అంశాలను వివరిస్తూ, డిజిటల్ ట్విన్స్, స్మార్ట్ మీటరింగ్, మరియు ఎఐ-ఆధారిత గ్రిడ్ మానిటరింగ్ ప్రాధాన్యతను స్పష్టంగా తెలియజేశారు. పరిశ్రమల్లో ఎదురయ్యే నిజజీవిత సవాళ్లు మరియు వాటి పరిష్కారాలపై ఆయన సందేశం పాల్గొన్నవారికి ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.ఈ కార్యక్రమం ద్వారా అధ్యాపకులు స్మార్ట్ గ్రిడ్లలో క్వాంటం సెక్యూరిటీ, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్, ఈవీ ఇంటిగ్రేషన్‌పై అత్యాధునిక సాంకేతిక జ్ఞానం పొందేందుకు మంచి అవకాశం లభించిందని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల అధ్యాపకులుతెలిపారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విద్యుత్, గ్రిడ్ భద్రత మరియు ఈవీ టెక్నాలజీ రంగాలలో నిపుణుల మార్గదర్శనం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

# చనిపోయిన కుటుంబానికి జనసేన ఆర్థిక సహాయం

**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ :** రాజంపేట మండలంలో జనసేన పార్టీ ప్రారంభ దశ నుండి కృషిచేసిన భువనగిరి పల్లి గ్రామ జనసేన నాయకుడు కోలాటం నరసింహ ఆయన శ్రీమతి సుజాత ఇటీవల ప్రమాదంలో మరణించిన సంగతి విధితమే.. వారి కుటుంబానికి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఇన్సూరెన్స్ చెక్కులను విజయవాడలో అందజేశారు. జనసేన పార్టీ ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు చేతుల మీదుగా ఈ చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీలో క్రియాశీలకంగా జనసైనికులు , వీర మహిళలు అనుకోకుండా ప్రమాదవశాత్తు గాయ పడిన లేదా మరణించిన వారి కుటుంబాలకు జనసేన పార్టీ ఎల్లవేళలా తోడు ఉంటుందని ఆయన తెలియజేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ తరఫున అందించిన ఇన్సూరెన్స్ క్రియాశీలకు సభ్యత్వం చేయించిన రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అధికార కృష్ణ వలన ఆ కుటుంబానికి ఆర్థికంగా నిలదొక్కు కోవడానికి



వరమైందనిఆయనను కొనియాడారు. చనిపోయిన ఒక్కొక్కరికి ఐదులక్షల రూపాయలు చొప్పున చెక్కులుఅందజేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పల్లిగ్రామానికిచెందిన కేఎస్ నరసింహ, భువనగిరి పల్లి జనసేన సైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడే ప్రమాణ స్వీకారం టిడిపి కమిటీలు

**లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ :** లక్కిరెడ్డిపల్లె మండలంలోని నూతనముగా ఎన్నుకోబడిన బూత్ గ్రామ క్లస్టర్ మండల నాయకులకు రాయచోటి టౌన్ నందలి ఎం.ఎన్.ఎం ఫంక్షన్ హాల్,మదనపల్లి రోడ్డు రాయచోటి నియోజకవర్గం లోని మండల,క్లస్టర్,యూనిట్, గ్రామ బూత్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం రాష్ట్ర రవాణా,యువజన,క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో జరుగును. కావున మండల నియోజకవర్గం అన్ని కమిటీల తెలుగుదేశం నాయకులు లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మదన్మోహన్ తెలిపారు నాయకులు కార్యకర్తలు తప్పనిసరిగా హాజరు కావాలని వారు కోరారు.

# కొలువుదీరిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ పాలకమండలి

- చైర్మనుగా ప్రమాణం చేసిన నవీన్ కుమార్ చౌదరి
- ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు కృషిచేస్తా
- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం
- పెద్దఎత్తున తరలివచ్చిన కూటమి పార్టీల నాయకులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : పట్టణంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ పాలక మండలి కొలువుదీరింది. సోమవారం పండుగ వాతావరణంలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఇందులో భాగంగా ఆలయ పాలక మండలి చైర్మనుగా నవీన్ కుమార్ చౌదరి మరియు డైరెక్టర్లుగా పాలకమండలి సభ్యులు దుబ్బిగాళ్ల భాస్కర్,అజయ్ పండిట్,కె.మల్లిక,కాశీ శ్రీరామ్ వాల్మీకి,మంజునాథ్, మారుతి,ఎస్.నాగమణి,కందూరి రాజేష్,బుజ్జమ్మ,యం.ఉషలు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,పాలక మండలి చైర్మన్,డైరెక్టర్లు కుటుంబ సభ్యులు బంధు మిత్రుల రాకతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది.ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్ మరియు డైరెక్టర్లను పెద్దఎత్తున శాలువలు, పుష్పగుచ్చాలు,పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ పాలక మండలి భక్తుల మనోభావాలను గౌరవిస్తూ,ప్రజలకు ప్రశాంత వాతావరణంలో దర్శన భాగ్యం కలిగించే ఏర్పాటు చేయడంతో పాటు అభివృద్ధికి పునరంకితంకావాలని పిలుపునిచ్చారు.అలాగే ఆలయంలో కళ్యాణ మండపాన్ని పూర్తి చేయడానికి వీలుగా దేవాదాయ శాఖ మంత్రి అనం రామనారాయణ రెడ్డితో మాట్లాడి సుమారు 50 లక్షల నుండి కోటి రూపాయలు నిధులు మంజూరయ్యే విధంగా చర్యలు తీసు కుంటామని ప్రకటించారు.అలాగే పాలకమండలి సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.త్వరలోనే ఆలయం పక్కనే ఉన్న పోలీస్ స్టేషనుని ఉపయోగించుకోవడానికి త్వరలోనే



మంచి నిర్ణయం తీసు కుంటామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు.అనంతరం పాలక మండలి చైర్మన్ నవీన్ చౌదరి మాట్లాడుతూ తనకు కలియుగ ఆరాధ్య దైవం వెంకటేశ్వర స్వామికి సేవ చేసుకునే అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకి జీవితకాలం రుణపడి ఉంటామని ప్రకటించారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా,సభ్యులు, దాతలు, పూర్వ ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డెప్ప రావుల సహకారంతో కళ్యాణ మండపం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ నవీన్ కుమార్ చౌదరిఆధ్వర్యంలోఆలయంఎంతో పురోభివృద్ధి సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.కళ్యాణ మండపం నిర్మించి, పేదల వివాహాలు చేసుకునే అవకాశాన్ని తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.పలువురు వక్తలు మాట్లాడుతూ పాలక మండలి చైర్మన్ నవీన్ కుమార్ చౌదరికి,డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల్లో సన్నగిల్లిన ఆధ్యాత్మిక విలువలను పెంపొందిం చడంతో పాటు ఆలయానికి వచ్చే భక్తుల భక్తులకు స్నేహపూర్వక వాతావరణం కల్పించి,స్వామి వారి దర్శనం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాయలసీమ



రీజనల్‌కో-ఆర్డినేటర్ దారం అనిత,రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,రాజంపేట పార్లమెంట్ ప్రధానకార్యదర్శిదొరస్వామి నాయుడు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మధుబాబు,20వ వార్డు కౌన్సిలర్ పచ్చిపాల తులసి,బొమ్మిశెట్టి పురుషోత్తం, యర్రబల్లివెంకటరమణారెడ్డి,రామిశెట్టికృష్ణ (కమలామఠ్రి) ,రాటకొండ శ్రీనివాసులు నాయుడు,ముసలికుంట నాగయ్య,గంగారపు రామ్మూర్తి నాయుడు,జనసేన దారం హరిప్రసాద్,శ్రీరామ రామాంజనేయులు,జంగాల వెంకట రమణ,రెడ్డిషంషీర్, మాజీ కౌన్సిలర్ బాబు నాయుడు,పూల మురళి,శ్రీరామ సహదేవనాయుడు,బాలమాలి శేఖర్,రెడ్డి రాంప్రసాద్,చల్లా నరసింహులు,డి.రమేష్ రెడ్డి,రైస్ మిల్ శశికుమార్,బిజెపి యువనాయకులు శ్రీకాంత్,రామిశెట్టి రెడ్డికేశవ,శ్రీనాథ్, ఎం.వేమయ్య,మల్లెంప్రకాష్‌నాయుడు,సికిందర్,వాణి దేవాదాయశాఖఅధికారులు,స్వామివారిభక్తులు పాల్గొన్నారు.

# కరాటేలో సత్తాచాటిన విజయభారతి హైస్కూల్ విద్యార్థులు

- ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలు కైవసం
- అభినందించిన కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు

**మదనపల్లె,మేజర్‌న్యూస్** : ప్రతిభతోపాటు పతకాలు సాధించినప్పుడే కరాటే విద్యార్థులకు తగిన గుర్తింపు వస్తుందని విజయభారతి స్కూల్ చైర్మన్ డాక్టర్ యన్.సేతు పేర్కొన్నారు.కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో జరిగిన ఒకినవా గోజు రియు కరాటే దూ ఫెడరేషన్ మలేషియా వారి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ - 2025 పోటీలు జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యస్.యస్.కే గోజు రియు కరాటే డో ఇండియా వ్యవస్థాపకులు క్యోషి యమ్ కన్నన్ పాల్గొన్నారు.ఇందులో మదనపల్లి పట్టణంలోని విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు సత్తాచాటారు.ఈ సందర్భంగా కరాటే మాస్టర్ యం.మణిసాయి మాట్లాడుతూఛాంపియన్షిప్‌నందు 13 సంవత్సరాల సీనియర్ బాయ్స్ కటా విభాగంలో కే.చరణ్ తేజ,సి.గౌతమ్ నంద,వై.గీర్వన్,అర్.ధనుష్ రెడ్డి ప్రథమ స్థానంలో నిలిచారు.ఆదేవిధంగా 12 సంవత్సరాల బాయ్స్ కటా విభాగంలో యమ్ .కార్తికేయ ప్రథమ స్థానం,10 సంవత్సరాల బాయ్స్ కటా విభాగంలో కే.యస్వంత్ తేజ్ ప్రథమ



స్థానం,13 సంవత్సరాల బాయ్స్ కటా విభాగంలో యస్.మహేశ్వర్ ప్రథమ స్థానం,12 సంవత్సరాల బాయ్స్ కటా విభాగంలో యమ్.కార్తికేయ ప్రథమ స్థానం,12 సంవత్సరాల బాయ్స్ కటా విభాగంలో వి.రేవంత్ ద్వీతీయ స్థానం,12 సంవత్సరాల బాయ్స్ కటా విభాగంలో పి.చందన్ ద్వీతీయ స్థానం 12 సంవత్సరాల బాయ్స్ కటా విభాగంలో ఏ.గగన్ ద్వీతీయ స్థానం,12 సంవత్సరాల బాయ్స్ కటా విభాగంలో పి.హేమంత్ ద్వీతీయ స్థానం,11 సంవత్సరాల బాయ్స్ కటా విభాగంలో ఏ.హరీష్ రెడ్డి ద్వీతీయ స్థానం,12 సంవత్సరాల బాయ్స్ కటా విభాగంలో యమ్.రిషికేష్ గౌడ్ తృతీయ స్థానం,13 సంవత్సరాల బాయ్స్ కటా విభాగంలో జి.ప్రేమ్ సందీప్ తృతీయ స్థానం,11 సంవత్సరాల బాయ్స్ కటా విభాగంలో ఏ.జఫ్ఫార్ తృతీయ స్థానం,12 సంవత్సరాల బాయ్స్ కటా విభాగంలో జె. రోహిత్ తృతీయ స్థానం,13 సంవత్సరాల బాయ్స్ కటా విభాగంలో వరుణ్ తెజ్ తృతీయ స్థానం అందుకున్నరు.విద్యార్థులకు యస్.యస్.కే గోజు రియు కరాటే డో ఇండియా వ్యవస్థాపకులు క్యోషి యమ్ కన్నన్ చేతుల మీదుగా బహుమతులు,ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు గ్రాండ్ మాస్టర్ స్వర్గీయ డాక్టర్ ఎఆర్.సురేష్ శిక్షణ మరియు ఆశీస్సులతో మాకు సాధ్యమయిందని యూత్ కరాటే క్లబ్ ప్రెసిడెంట్ రెన్షియం.మణిసాయి పేర్కొన్నారు.ఈ సందర్భంగా విజయ భారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతుమాట్లాడుతూ ఆత్మరక్షణ విద్య విద్యార్థుల శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా ఆత్మస్థైర్యాన్ని నింపుతుందన్నారు.కరాటే మాస్టర్ మణిసాయి శిక్షణలో తమ విద్యార్థులు రాణించడం శుభపరిణామన్నారు.ఇదే స్ఫూర్తితో రాష్ట్ర,జాతీయ స్థాయికరాటేపోటీలలోవిద్యార్థులు రాణించి మదనపల్లికీర్తిప్రతిష్టలుపెంచాలనిఆయన ఆకాంక్షించారు.

# పివిజిపల్లెలో గ్రామ సచివాలయం ప్రారంభోత్సవం



**పుల్లంపేట,మేజర్‌న్యూస్** : పుల్లంపేట మండలం పి.వి.జి పల్లి గ్రామం నందు సర్పంచ్ పోలూరు చంద్రకళ చే రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, రైల్వే కోడూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, గారిచే నూతన గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీఅధ్యక్షులుకాపెర్లచంద్రశేఖర్ నాయుడు, మాజీ మండల అధ్య క్షులు పోలూరుకృష్ణమనాయుడు,లింగుట్లవెంకటరమణ నాయుడు,కేశినేని నారాయణనాయుడుమాజీమార్కెట్‌కమిటీచైర్మన్ నేలపాటిరామచంద్రయ్య నాయుడు,వైస్‌చైర్మన్‌చిన్నంశివయ్య,శంకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, యూనిట్ ఇంచార్జ్ బాసినేని మనోహర్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కాకర్ల ప్రభాకర్, పెంచలయ్యనాయుడు,పోలుప్రేమకుమార్,లింగుట్లలక్ష్మయ్య,కుప్పాల రామ కృష్ణయ్య, మల్లికార్జునఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆదిత్య ఎన్‌ఎస్‌ఎస్ విభాగంచే ఏడురోజుల స్పెషల్ క్యాంపు

– ఒంటిమిట్ట గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక సేవా శిబిరం సోమవారం ఒంటిమిట్ట గ్రామంలో ఘనంగా ప్రారంభమైంది. గ్రామ అభివృద్ధి,ప్రజల్లో అవగాహన,విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడం లక్ష్యంగా ఈ శిబిరాన్ని ప్రతీ ఏటా నిర్వహిస్తున్నట్లు ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారి అరుణ్ కుమార్ రెడ్డి తెలిపారు.శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,గ్రామ పెద్దలు,కార్యక్రమ అధికారి,కళాశాల నిర్వహణ సభ్యులు పాల్గొన్నారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం మొదటి రోజులో భాగంగా విద్యార్థులు గ్రామంలో ప్రతి ఇంట సర్వే నిర్వహించి ముఖ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ ఏడురోజుల శిబిరంలో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ పలు కార్యక్రమాలను నిర్వహిస్తోందని కంప్యూటర్ అవగాహన కార్యక్రమం,ప్రభుత్వ పథకాలపై అవగాహన (సైబర్ క్రైమ్ అవగాహన) ఆన్‌లైన్ మోసాలపై అవగాహన,ఉచిత కంటి పరీక్ష శిబిరం,మొక్కలు నాటే కార్యక్రమం వంటి పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వై.అరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు గ్రామాల్లో సేవచేయడం ద్వారా సమాజపట్ల బాధ్యతాభావం పెరుగుతుందని పేర్కొన్నారు.ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ గుణాలు,క్రమశిక్షణ,సహకారం వంటి విలువలు పెంపొందుతాయని తెలిపారు.ఇందులో భాగంగా డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు హెచ్ అండ్ ఎస్.విభాగాధిపతి డాక్టర్ టి.అమరనాథ్ రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ గ్రామ అభివృద్ధికి సేవ చేయడం గొప్ప అవకాశమని,ఇలాంటి శిబిరాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.శిబిరం జరిగే ఆరు రోజులపాటు మరిన్ని సామాజిక కార్యక్రమాలతో కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# రాజంపేట రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఏపీ మస్తాన్



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సోమవారం ఏపీ మస్తాన్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన గుంతకల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై మన్నూరు సర్కిల్ కు వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న బీవీ రమణ సీఐ అనంతపురం జిల్లాలో విఆర్ కు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ మస్తాన్ కు సర్కిల్ పరిధిలోని పెనగలూరు, పుల్లంపేట ఎస్సైలు, ఏఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతన్న సేవలో... మన మంచి ప్రభుత్వం
## అన్నదాత సుఖీభవ రైతన్న మీకోసం



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం మంచిరెడ్డిగారిపల్లి గ్రామపంచాయతీ నందు అన్నదాత సుఖీభవ రెండో విడత డబ్బులు విడుదలైన సందర్భంగా ప్రతి పల్లి లో ప్రతి రైతును కలిసి తెలుగుదేశం పార్టీ రైతులకు ఎంతో మేలు చేస్తుందని అన్ని పథకాల అమలు చేశారని ప్రతి రైతుకు అండగా నిలబడిందని రైతులకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సుండుపల్లి మండల క్లస్టర్ కన్వీనర్ రమణ, సుండుపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దప్పేపల్లి చంద్రమౌళి, బూత్ కన్వీనర్ మూడే.జ చంద్రనాయక్, మాచిరెడ్డి గారి పల్లి గ్రామపంచాయతీ హార్టికల్చర్ అసిస్టెంట్ రాధా రాణి గారు, ప్రకృతి వ్యవసాయసిబ్బంది రామాంజనేయులు, రాజు నాయక్ రైతులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

## అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ క్రీడాకారుడు
## నాగరాజు కు ఆర్థిక సహాయం



**వీరబల్లి మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ భూటాన్ ఛాంపియన్ షిప్ క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించిన కొర్లకుంట నాగరాజుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విఆర్డిఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో సోమవరం పంచాయతి పుత్తావాండ్లపల్లికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయుడుఎం.బసిరెడ్డిఐదు వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు.నాగరాజుఆర్థిక పరిస్థితిని గమనించిన దాతలు బసిరెడ్డి, నటరాజ, మస్తాన్ లకు నాగరాజు అభినం దనలు తెలిపారు. పేదక్రీడాకారునిఆదుకోవడానికిదాతలు ముందుకు వచ్చి చేయూతనివ్వడంఅభినందనదగ్గవిషయమనివిఆర్డిఎస్ సురేంద్రారెడ్డి తెలిపారు.

## భారత రాజ్యాంగ దినోత్సవంకు
## ముఖ్యఅతిథిగా పసుపులేటి శంకర్



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్బంగా నవంబర్ 26 వ తేదీ కడప కందుల ఓబుళరెడ్డి మెమోరియల్ కాలేజీ అఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి శంకర్ ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు .సమావేశములో రాజ్యాంగ రచన ఆవిర్భావము తదితరాల గురించి చర్చవుంటుందని కడప జిల్లా స్టెప్ ఇంచార్జి సి ఇ ఓ సుబ్బారాయుడు తెలిపారు. కార్యక్రమములో కె ఓఆర్‌ఎమ్ఇంజనీరింగ్కళాశాలప్రిన్సిపాల్ డాక్టర్ సిదీశ్వరరావు రిటైర్డ్ స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మంగళగౌరీ తదితరులు పాల్గొంటారు.

## సిఐని సన్మానించిన ఆటో వర్కర్స్ యూనియన్

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన అర్బన్ సీఐ డి శ్రీనివాసులు ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆటో యూనియన్ తరపున కొత్త సిద్దేశ్వర, యూనియన్ లీడర్ , ఉదయ్ కుమార్ సలహాదారుడు, గ్రూప్ సభ్యులు అందరూ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన ఆటో యూనియన్ సభ్యులు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాన్ని పరిశీలించిన అధికారులు



### సంఘం అభివృద్ధి చెందాలి మేము సహకరిస్తాం – డిపిడిఎం ప్రసాద్

**చిట్వేల్,మేజర్ న్యూస్ :** చిట్వేలి మండలంలో ముందుచూపుగా వ్యవసాయ రంగానికి అప్పటిలోనే పెద్దపీట వేసిన పరిస్థితి ఇక్కడ ఉన్న. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చిట్వేలి లో 1959 లో స్థాపించారు. అప్పటినుండి ఇప్పటిదాకా ఎక్కడున్న గొంగడి అక్కడే అన్నట్టుగా ఉంది. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం భవనం వద్ద ప్రధానంగా రైతులు ఉపయోగప డే విధంగా పలు రకాల సంతలను ఏర్పాటు చేసుకునేందుకు స్థలం ఉన్న అభివృద్ధి ఇప్పటివరకు శూన్యం అనే చెప్పుకోవాలి. నాబార్డ్ నిధులతో ఆ ఉన్న స్థలంలో గ్రామీణ రైతు సంత ఏర్పాటు కోసం గత ప్రభుత్వంలో గదులుగా విభజించి నిర్మాణం చేపట్టారు. ఇప్పటివరకు ఆ గదుల్లో ఎవరికీ గాని ఉపయోగకరమైన విధానాన్ని సంత అన్న మాటకు అర్థం కాని అక్కడ ఎక్కడ కనపడకపోవడం చూసిన ప్రతి రైతుకు బాధ కలిగించే విషయంగా మారింది. అప్పటినుండి విధులు నిర్వహిస్తున్న సివోలుగా విధుల్లో ఉన్న అక్కడి ఉద్యోగులు మొదటి నుండి చేతివాటానికి అలవాటు పడ్డారని రైతులే బయటపడి మాట్లాడుకుంటున్నారు. రైతుల పొట్ట కొట్టి వారి పొట్ట నింపుకున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.రెండు ఎకరాల పైగా కార్యాలయం ఎదురుగా స్థలమున్న ఏమీ చేయలేదన్న విమర్శలు మూటకట్టుకుంటున్నారు. నేపథ్యంలో సోమవారం, ఆ శాఖకు సంబంధించిన డిపిడిఎం, ఏపీ సి ఓ బి, ఎం ప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ ఎస్ చిన్నారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ ఏ నాగేంద్ర, ఆ కార్యాలయాన్ని సందర్శించారు. పూర్తిస్థాయిలో పరిస్థితులను తనిఖీ చేసి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అభివృద్ధి కోసం సహకరిస్తామని సంఘం అభివృద్ధిచెందేందుకు తీసుకోవలసిన ప్రణాళికలను మా ముందుకు తీసుకువస్తే ఈ ఉన్న స్థలంలో రైతులకు ఎలాంటి ఉపయోగకరమైన కట్టడాలు కానీ సంత నిర్మాణం మేకల సంత, పశువుల సంత,రైతులు కూరగాయలు సంత కూడా ఏర్పాటు చేసుకోవచ్చని తెలియజేశారు. అభివృద్ధిపరిచేందుకు నిధులు కూడా విడుదల చేస్తామని వారు వెల్లడించారు. సింగల్ విండో ప్రస్తుత చైర్మన్ సభ్యులతో కలిసి పూర్తి నివేదికను అందచేస్తే ఆ నివేదికపైఅభివృద్ధిచేసేందుకుచర్యలు తీసుకుంటామని ఉన్నత స్థాయి అధికారులకు వారందించిన నివేదికను కూడా అందిస్తామని తెలియజేశారు. 1959లో స్థాపించిన ప్రాథమిక వ్యవసాయ పరపతిసంఘంఅభివృద్ధిచెందాలన్నదే మా ఆకాంక్ష అని తెలియజేశారు. ఇక్కడ పరిస్థితులు పూర్తిగా పరిశీలించామనినిధులు దుర్వినియోగం అయినట్లు ఎక్కడైనా రుజువైన అలాంటి సమస్యలు ఏదైనా రైతులు ఎదుర్కొన్న నేరుగా మా దృష్టికి తీసుకురావచ్చని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# నలుగురు నేరగాళ్లు అరెస్ట్



### 15 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

**కలకడ మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పోలీసు యంత్రాంగం దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న నేరగాళ్లపై ఉక్కుపాదం మోపింది. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో నలుగురు నిందితులను అరెస్టు చేసి, సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) యం. వెంకటాద్రిమీడియా సమావేశంలో వెల్లడించారు. రాయచోటి డిఎస్పీయం.ఆర్.కృష్ణమోహన్ ఆధ్వర్యంలో కలకడ సీఐ బి. లక్ష్మన్న, కె.వి. పల్లి ఎస్ఐ యం. చిన్న రెడ్డప్ప, కలకడ ఎస్ఐ బి. రామాంజనేయులు బృందం ఈ అరెస్టును నిర్వహించింది. కె.వి. పల్లి మండలం, తిమ్మాపురం క్రాస్ వద్ద నిందితులను పక్కా సమాచారం మేరకు అరెస్ట్ చేశారు. కె.వి. పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోపలు కింద కేసు నమోదు చేయబడింది.

నిందితుల వివరాలు

1. కుంచెపు పురుషోత్తం (ఏ 1) 28 కూలీ తీతవగుంటపల్లి, కె.వి. పల్లి మండలం. 2. పూజారి శంకరయ్య (ఏ2) 26 కూలీ తీతవగుంట పల్లి, కె.వి. పల్లి మండలం. 3. కుంచెపు మోహన్‌బాబు (ఏ 3) 27 వెటర్నరీ అసిస్టెంట్ కె. దొడ్డిపల్లి పంచాయతీ కలకడ మండలం, (ప్రభుత్వ ఉద్యోగి) 4. బండి బాలాజీ (ఏ 4) 28 కూలీ తీతవగుంటపల్లి, కె.వి. పల్లి మండలం. నిందితులలో ఏ3 అయిన కుంచెపు మోహన్‌బాబు, కలకడ మండలం, కె. దొడ్డిపల్లి లో వెటర్నరీ అసిస్టెంట్‌గా పనిచేస్తూ నేరాలకు పాల్పడ్డాడు.పై నలుగురు నిందితులు సంబేపల్లి, కలకడ, కలికిరి, పీలేరు, గుర్రంకొండ, కె.వి. పల్లి పరిసర ప్రాంతాల్లో ఒంటరిమహిళలనులక్ష్యంగాచేసుకొని చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు.తాజాగా, 10.11.2025 రాత్రి సుమారు 8.00 గంటల సమయంలో ఒక బట్టలవ్యాపారినివెంబడించి, నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి చంపుతామని బెదిరించి దోపిడీకి పాల్పడ్డారు.స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు. పోలీసులు నిందితుల నుండి మొత్తం సుమారు రూ. 15 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. 6బంగారు చైన్లు, మొత్తం 140 గ్రాములు (సుమారు రూ. 15 లక్షల విలువ). నగదు: రూ. 40,150/-. 4మోటార్‌సైకిళ్లు,4సెల్ ఫోన్లు 15 చీరలు స్వాధీనం.. అన్నమయ్య జిల్లాలో నేరాలకు పాల్పడేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని అదనపు ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపిస్తే వెంటనే డయల్ 100కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. నేరస్థులను పట్టుకోవడంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన పోలీస్ వారికి నగదు బహుమతి తో ప్రోత్సహించారు.

# అంగరంగ వైభవంగా భైరవ స్వామి తిరుణాల

### కట్ట రమణ,కట్ట జయదేవ్,కట్ట శేఖర్, జవ్వాజి మురళి ఆధ్వర్యంలో గొప్ప అన్నదాన కార్యక్రమం



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట మండలం పెద్దకొత్తపల్లి గ్రామంలో 70 సంవత్సరాల భైరవ స్వామి ఆలయంలో తిరుణాల సందర్భంగా గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కట్ట వెంకటసుబ్బయ్య వారి ధర్మపత్ని వెంకటమ్మలకు సంతానం లేకపోవడంతో భైరవ స్వామిని భక్తిశ్రద్ధలతో విశిష్ట పూజలు చేయడంతో వారికి సంతానం కలిగినందువలన భైరవ స్వామికి గుడి కట్టించి విశిష్ట పూజలను ఇప్పటివరకు అందిస్తున్నారు.సోమవారంనాడు.విశిష్ట పూజలు. హెూమాలు. అభిషేకాలు నిర్వహించారు. అంతేకాకుండా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు 70 సంవత్సరాల భైరవ స్వామి పురాతన విగ్రహానికి పెద్దకొత్తపల్లి ప్రజలు తండోపతండాలుగా వచ్చి కయా కర్పూరాల సమర్పించి భక్తిశ్రద్ధలతో భైరవ స్వామి కి పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి ప్రజలు మరియు చిన్న కొత్తపల్లి గ్రామస్తులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# భారతమాత ముద్దుబిడ్డ మహావీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

▪ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు ▪ ఉయ్యాలవాడ కీర్తిని కొనియాడిన అధ్యక్షులు గుడిబండ రవికుమార్ రెడ్డి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** బ్రిటీష్ వ్యతిరేక పోరాటానికి తొలి తిరుగుబాటు జెండా ఎగురవేసిన అనాటి వీరుడు,స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాల వాడ నరసింహా రెడ్డి జయంతిని పురస్కరించుకొని మదనపల్లి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉయ్యాల వాడ నర సింహారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.మదనపల్లి రెడ్డి సంక్షేమ సం ఘంభవనంనందుజరిగిన కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గుడిబండ రవి కుమార్ రెడ్డి,ఉపాధ్య క్షులు వి.సాంబ శివారెడ్డిలు మాట్లాడుతూ ఆ మహనీయుడిని స్మరించుకుంటూ రేనాటి వీరుడు,బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన అత్యంత ధైర్యవంతుడు,భారత దేశ స్వాంతంత్ర్యం కోసం తిరుగుబాటు చేసి అలుపెరుగ పోరుబాట కొనసాగించిన పరాక్రమవం తుడన్నారు.తన ధైర్యసాహసాలతో ఆంగ్లేయుల వెన్నుల్లో వణుకు పుట్టించారని,స్వాతంత్రోద్యమానికి ఊపిరి పోశారని కొనియాడారు.ఆయనను ఎదుర్కొనే ధైర్యం లేక కుట్రలు పన్ని ఆయన్ని బంధించి ఉరికంభం ఎక్కించినప్పటికీ ఆ ఉరికంబాన్ని సైతం సగర్వంగా తన మెడకు బిగించుకొని వీరమరణం పొంది చరిత్రపుటల్లోకి చిరస్మరణీయంగా నిలిచిపోయారని కితాబునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి వై గిరిధర్ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ కే.సుధాకర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు తట్టి శ్రీని వాసులు రెడ్డి,శేషాద్రి రెడ్డి,మాధవ రెడ్డిమల్లికార్జున రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,సుబ్బారెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,సి.భాస్కర్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి,జయచంద్రా (బాబు) రెడ్డి,రంగా రెడ్డి,రామలింగా రెడ్డి,భాస్కర్ రెడ్డి,జనార్దన్ రెడ్డి,కో - ఆర్డినేటర్ ఎన్. సాంబ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విఆర్ఎస్ఎస్ మదనపల్లి మండల అధ్యక్షుడిగా పురుషోత్తం

▪ నియామక పత్రం అందజేసిన పొదల నరసింహులు ▪ వాల్మీకి ఎస్టీ సాధనలో యువత ముందుండాలని రావాలని పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** వాల్మీకి రిజర్వే షన్ సాధన సమితి మదనపల్లి మండల అధ్య క్షులుగా పురుషోత్తంను నియమించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు పొదల నరసింహులు స్పష్టం చేశారు.సోమవారం స్థానిక బుగ్గకాలువలోని గంగమ్మ ఆలయంలో వాల్మీకి యువతతో ఆయన సమావేశమయ్యారు.ఈ సందర్బంగా పురు షోత్తంకు రాష్ట్ర అధికార ప్రతినిధి బొగ్గిటి కృష్ణమూర్తితో కలిసి ఆయన నియామక పత్రం అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీలు గుప్పించి అందలమెక్కిన తర్వాత విస్మరించడం పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.అధికార పార్టీలో దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలం గడిచిన ఇప్పటి వరకు ఎస్టీ జాబితా గురించి మాట్లాడిన దాఖలాలు లేవన్నారు.అలాగే ప్రతిపక్ష నాయకుడు జగన్ మోహన్ రెడ్డి వాల్మీకులకు అండగా నిలిచి ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీలు ఇవ్వడం మినహా ఏమి చేయలేద న్నారు.ఈ నేపథ్యంలో పోరాటం తప్ప మరోమార్గం లేదని స్పష్టం చేశారు.ఇందులో భాగంగా యువత ముందుకు వచ్చి ఎస్టీ జాబితా పునరుద్ధరణలో క్రియా శీలక పాత్ర పోషించాలన్నారు.యువతకు ఉద్యోగ,ఉపాధితోపాటు చదువుకోవడానికి ఫీజు రియంబర్స్ మెంట్ మంజూరు చేయడంలోను వివక్షజరుగుతొందని గుర్తు చేశారు.ఎస్టీ జాబితాలో చేర్చితేనే సమస్యకు పరిష్కారం,యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు .విఆర్ఎస్ఎస్ మండల అధ్యక్షులు పురుషోత్తం మాట్లాడుతూ వాల్మీకి ఎస్టీ సాధనలో రాష్ట్ర అధ్య క్షులు పిలుపు మేరకు ముందుండి పోరాడతా మన్నారు.తమపై నమ్మకంతో అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు పొదల నరసింహులు,రాష్ట్ర అధికార ప్రతినిధి బొగ్గిటి కృష్ణమూర్తిలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విఆర్ఎస్ఎస్ సభ్యులు చెన్నం శ్రీరాములు,బిగ్గిటిగంగాధర్,జయచంద్ర, నరసిం హులు,సందీప్,జయవర్ధన్,చరణ్,ప్రవీణ్ కుమార్, భాను ప్రకాష్,దిలీప్,రవి,గిరిబాబులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన చెకుముకి సైన్స్ సంబరాలు



**రాయచోటి రూరల్, మేజర్న్యూస్:** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలు రాయచోటి పట్టణంలోని డైట్ కేంద్రంలో సోమవారం నాడు విజయ వంతంగా ముగిశాయని జిల్లా ప్రధాన కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొ న్నారు.విద్యార్థులుశాస్త్రాన్నిప్రేమగా నేర్చుకోవాలని, పరిశోధనా దృక్పథం పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలోని 30 మండలాల నుండి సుమారు 150 మంది విద్యార్థులు ఈ సంబరాల్లో పాల్గొన్నారని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రకాశ్ రెడ్డి తెలిపారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందిం చడానికి వేదిక నిరంతర కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మానవతా కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు సహదేవరెడ్డి మాట్లాడుతూ సమాజంలో మూఢ నమ్మకాలను పారదోలేందుకు జన విజ్ఞాన వేదిక చేస్తున్న పోరాటం ప్రశంసనీయమని అన్నారు. కంటి వైద్యులు డాక్టర్ రెడ్డెన్న మాట్లాడుతూ విద్యా ర్థులు సమాజం పట్ల అవగాహన పెంపొందిం చుకునిభవిష్యత్తులోసమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సుంకర జ్ఞానతేజ మాట్లాడుతూ విద్యార్థులు ఆసక్తితో చదివి అంతర్జాతీయస్థాయిలో ఎదిగి గొప్ప శాస్త్రవేత్తలుగా మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు భోజన సౌకర్యాలు కల్పించడంలో ప్రసాద్నాయుడు,వై.సి. రెడ్డెప్ప రెడ్డి ప్రముఖ పాత్ర పోషించారు. గెలుపొందిన విజేతలు డిసెంబర్ 12,13,14తేదీల్లో కాకినాడలో జరగనున్న రాష్ట్రస్థాయిచెకుముకిసైన్స్ సంబరాల్లో పాల్గొనను న్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ నాయకుడు హరినాథ్రెడ్డి, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ అసదుల్లా భాష, జిల్లా సైన్స్ ఆఫీసర్ ఓబుల్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘ నాయకులు రవీంద్రనాథ్ రెడ్డి, ప్రతాపరెడ్డి,శివారెడ్డి, డైట్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కనీస అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడమే లక్ష్యం

ఎఫ్ఎల్ఎన్ బేస్ లైన్ సర్వే ప్రారంభం సందర్భంగా డిఈఓ సుబ్రహ్మణ్యం వెల్లడి



**రాయచోటి టౌన్ మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడానికి ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి బేస్ లైన్ సర్వేను చేపట్టినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. కడప, అన్నమయ్య జిల్లాలోని 3689 ప్రాథమిక పాఠశాలల్లో 1,11, 587 మంది విద్యార్థులకు అమల వుతున్న ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసిపై బేస్ లైన్ సర్వే లీప్ యాప్ ద్వారా సోమవారం నుండి ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ సర్వేలో డైట్ విద్యార్థులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్స్ పాల్గొంటు న్నారన్నారు. ఎఫ్ ఎల్ ఎన్ బేస్ లైన్ సర్వే ద్వారా పాఠశాల స్థాయి నుండి జిల్లా స్థాయిలలో సమగ్ర డేటా సేకరించబడుతుంద న్నారు. దీని ద్వారా ఏ విద్యార్థి ఏ నైపుణ్యంలో బలహీనత కలిగి ఉన్నాడో, ఏ పాఠశాలలో వెనుకబడిన వారు సంఖ్య ఎక్కువగా ఉందో, ఏ టీచర్లకు శిక్షణ అవసరమో ప్రభుత్వం ఖచ్చితంగా గుర్తించగలదన్నారు. ఈ సమాచారం ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా రీమిడియల్ బోధన, ప్రత్యేక శిక్షణలు విద్యా నాణ్యత మెరుగుదల చర్యలు అమలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం డైట్ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ రాయచోటి మండలం అబ్బవరం హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించితగుసూచనలు చేయడం జరిగింద న్నారు.ఈ కార్యక్రమం అంతిమ లక్ష్యం రాష్ట్రంలోని ప్రతి 1-5 తరగతి విద్యార్థి పాఠ్యపుస్తకాన్ని సులభంగా చదవగలగడం, గణితంలో ప్రాథమిక లెక్కలు చేయగలగడం, తద్వారా 6వ తరగతి నుంచి ఉన్నత తరగతుల్లో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు సాగేలా చేయడమేనన్నారు.ఈ కార్యక్రమంలో చాత్రోపాధ్యా యిని సాగరిక, సి అర్ పి విజయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయిని శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో విద్యుత్ సమస్య లేకుండా చర్యలు ..

ట్రాన్స్ కో డిఈ గంగాధరం.



తంబళ్లపల్లె,మేజర్న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో భవిష్యత్తులో అంతరాయాలు లేని నిరంతర విద్యుత్ సరఫరా కు చర్యలు చేపట్టినట్లు ట్రాన్స్ కో డి.ఈ గంగాధరం తెలిపారు. సోమవారం ఆయన తంబళ్లపల్లె 33/11 కె వి ఏ విద్యుత్ సబ్ స్టేషన్ లో 5 ఎంవిఏ అదనపు ట్రాన్స్ఫార్మర్, ఎల్.వి బ్రేకర్ ను పూజలు చేసి లాంఛనంగా ప్రారంభించారు. తంబళ్లపల్లె మండలం లోని రైతులు,వినియోగదారులకునిరంతరమెరుగైనవిద్యుత్ అందించడమే లక్ష్యమ న్నారు.విద్యుత్ సిబ్బంది విద్యుత్ సేవలందించడంలో ముందుండాలని బిల్లుల వసూళ్లపైశ్రద్ధ చూపాలని హెచ్చరించారు. ఆయన వెంట ఏడిఈ లు గోవింద్ రెడ్డి, ఆదినారాయణ, ఏఈ సురేంద్ర, సబ్ ఇంజనీర్ శేషు, లైన్ ఇన్స్పెక్టర్లు భాస్కర్,నాగరాజులైన్మెన్ లు శంకర, అప్పి రెడ్డి విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాల కోసం నవంబర్ 30 లోపల దరఖాస్తు చేసుకోండి

హౌసింగ్ ఏఈ చక్రపాణి



**ములకలచెరువు, మేజర్న్యూస్ :** ములకలచెరువు మండలంలో ఇండ్లు లేని నిరుపేదలకు, ఇండ్ల స్థలాలతోపాటు ఇళ్ల నిర్మాణాల కోసం రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు హౌసింగ్ ఏఈ చక్రపాణి తెలిపారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు తో బాటుఇళ్లనిర్మాణం,ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఆ గ్రామాలలోని సచివాలయాలలో కులం, ఆదాయం,నివాసం,ఆధార్కార్డు, రేషన్కార్డు,ఉపాధిహామీ జాబ్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకంతోపాటు రెండు పాస్ ఫోటోలు, స్థల నివాస పత్రం జతపరిచి జిరాక్స్కాపీలుహౌసింగ్అసిస్టెంట్ఇంజనీర్వద్దకుఇవ్వాల్సి ఉంటుం దన్నారు. వీటినిప్రభుత్వానికిఆన్లైన్ద్వారా నివేదించడం జరుగుతుందన్నారు. ఇళ్ల నిర్మా ణాలకోసందరఖాస్తు చేసుకునేవారునవంబర్ 30వ తేదీలోపు దరఖాస్తు చేసు కోవాలన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# మాదిగ కులస్తులపై దాడి చేసిన నిందితులను వెంటనే శిక్షించాలి

**కలకడ మేజర్ న్యూస్:** కలకడ టౌన్ లో మాదిగ కులస్తుల పెండ్లి వివాహ వేదిక పైకి వచ్చి దాడి చేసిన నిందితులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని మాదిగదల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ముల్లంగి చంద్రయ్య మాల ఐక్య వేదిక గుర్రం నారాయణ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం అర్ధరాత్రి సమయంలో తప్ప తాగి అగ్రకులాలకు చెందిన సందీప్ రెడ్డి అనుచరులు మాదిగ కులస్తుల వివాహ వేదిక పైకి వచ్చి పెళ్లికూతురు రూములోకి చొరబడి దాడి చేయడం చాలా దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి గల కారణాలను తెలుసుకొని నిందితుల పైన అట్రాసిటీ కేసునమోదుచేయాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల ఐక్యవేదిక చీకటి పల్లి రామానుజులు, ఎండి పి ఎస్ తిరుపతి జిల్లా ఇంచార్జ్ సుండుపల్లి రవిఎండిపిఎస్ కె.విపల్లిఅధ్యక్షులుఇరుకులపాటి ఆంజనేయులు పాల్గొన్నారు.



# రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

- 18 నెలల పాలనలో రైతుకు సాయం శూన్యం
- పట్టణంలో భూకబ్జాలు, దౌర్జన్యాలు రోజు రోజుకూ మితిమీరుతున్నాయి
- గ్యాంగులు, గంజాయి బ్యాచ్‌లు పెట్రేగిపోతుంటే అధికారులు ఏమి చేస్తున్నారు?
- వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. వ్యవసాయాన్ని కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. రైతుల పరిస్థితి దయనీయంగా మారింద న్నారు.రైతన్నలుకు మేలు ఏమి చేయ కుండా, రైతన్నలకు అన్నీ చేసేసాము, అధికారులు, నాయకులు ఇంటింటికి వెళ్లండని చంద్రబాబు చెప్పుచున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తవుతోందని రెండు సీజన్ల ఖరీఫ్ లలో పంటల సాగు విస్తీర్ణం చాలా తగ్గిందన్నారు. అన్నమయ్య జిల్లాలో అయితే10 నుంచి 15 శాతం పంటలు కూడా సాగు కాలేదన్నారు. మామిడి తదితర పండ్ల తోటల పరిస్థితి అయితే దారుణంగా ఉందన్నారు. కూటమి పాలనలో ఏ పంటలకూ గిట్టుబాటు ధరలు లేవన్నారు. మామిడి రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. గత జగన్ ప్రభుత్వంలో ప్రతి పంటకూ ఎం ఎస్ పి లు కేటాయించి రైతులకు తోడుగా నిలిచారని ఆయన గుర్తు చేశారు. మామిడి సీజన్ అయి పోయిన తరువాత కిలోకు ప్రభుత్వం తరపున రూ 4 , సేకరణ వాళ్ళ నుంచి రూ 4 కలిపి మొత్తం రూ 8 అందిస్తామని ఆర్భాటంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని,అరకొరగా ఇచ్చి చేతులు దులుపు కొన్నారని, ఎంతమందికి ఇచ్చారో చెప్పాలని అడుగుతున్నా సమాధానం చెప్పడం లేదన్నారు.

**కరవు మండలాలకు ఇన్‌పుట్ సబ్సిడీ ఎక్కడ కూడా..** కరవు మండలాలు ప్రకటించినా ఆ మండలాలకు ఇన్ ఫుట్ సబ్సిడీ అందించారా అని ఆయన ప్రశ్నించారు. ఒక్క ఎకరాకు కూడా ఇన్ ఫుట్ సబ్సిడీ అందించారా అని ఆయన ప్రశ్నించారు. గత జగన్ ప్రభుత్వంలో ఉచిత పంటల బీమా పథకం ఉండేదని, ఆ పథకాన్ని కూటమి ప్రభుత్వం రద్దు చేసి, రైతులే ప్రీమియం చెల్లించేలా భారం మోపడం ధర్మమా అని ఆయన ప్రశ్నించారు.మీ హయాంలో రెండు తుపాను లు వచ్చి పంటలు దెబ్బతింటే ఒక్క రూపాయి అయినా అందించి రైతులను ఆదుకున్నారా అని ఆయన ప్రశ్నించారు. ఏది కూడా మేలు చేయకుండా గాలి కబుర్లు చెప్పుచున్నారన్నారు. అరటి రైతుల పరిస్థితి దుర్భరంగా ఉన్నాయన్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్ మంగళవారం పులివెందుల ప్రాంతంలో అరటి రైతుల కష్టాలను స్వయంగా పరిశీలన చేయనున్నారన్నారు. రైతుల గురించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనా కార్యక్రమాలు చేపడితే అవహేళనగా మాట్లాడుతూ బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నార న్నారు. పంటలు పెట్టుకుని నష్ట పోయేరైతులనుకూటమి ప్రభుత్వం ఆదుకోకపోవ డం దారుణమని శ్రీకాంత్ రెడ్డి ధ్వజమెత్తారు.

**అక్రమాలు,దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయాలి..** రాయచోటి పట్టణంలో అక్రమాలు, దౌర్జన్యాలు ఉధృతంగా పెరిగిపోతు న్నాయని శ్రీకాంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో ఎక్కడ ఖాళీ స్థలాలు కనబడినా అక్కడే దౌర్జన్యం, కబ్జాలు, భూ ఆక్రమణలు జరుగుతుంటే అధికార యంత్రాంగం మాత్రం కనీస బాధ్యత తీసుకోవడం లేదని మండిపడ్డారు. జిల్లా కేంద్రంలో డిప్యూటీ తహశీల్దార్‌ను ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా నియమించడం, భూ రికార్డులను తారుమారు చేయడం, వరుసగా జరుగుతున్న తప్పులు ఇవన్నీ అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనాలేనని ఆయన అన్నారు. ప్రభుత్వ భూములు, మిలట్రీ పట్టాలు సైతంకబ్జాలకుగురవుతున్నాయని, ఈ సంగతులపై తాను పదేపదే ఉన్నతాధికారులకు పిర్యాదులు చేస్తున్నా పట్టించుకునే పరిస్థితి కనిపించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**గ్యాంగులు, గంజాయి బ్యాచ్‌లు అల్లరి మూకల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి..** పట్టణంలో గ్యాంగులు, గంజాయి బ్యాచ్‌లు, అల్లరి మూకలు పెరిగి షెడ్లు ధ్వంసం చేయడం, భూములను ఆక్రమించడం, దళితులను భయభ్రాంతులకు గురిచేయడం వంటి ఘటనలు పెరుగుతున్నాయని ఆరోపించారు. అక్రమ కూల్చివేతలు, దౌర్జన్యాల వెనుక అధికారులే మద్దతుగా నిలుస్తున్నారంటే అది విషాదకరం అని దుయ్యబట్టారు.భూములపై వివాదాలు వస్తే రికార్డులు పరిశీలించి, అధికారుల సమక్షంలోనే నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు. రికార్డులు చేతిలో ఉన్నా పంచాయతీలు పెడతామని చెప్పి బాధితులను హాజరు కావలసిందిగా ప్రజా ప్రతినిధులు, అధికారాలు ఒత్తిడి తీసుకురావడం అన్యాయమన్నారు.

**పోలీసులు-అధికారులు ప్రజల పక్షాన నిలవాలి..** పోలీసులు, అధికారులు అధికార పక్షానికి కాకుండా ప్రజల పక్షాన, న్యాయం పక్షాన నిలబడాలని హెచ్చరించారు. కలెక్టర్, జేసీ, డీఆర్ఓలుబాధ్యతతీసుకునిపట్టణంలో జరుగుతున్న అక్రమాలకు చెక్ పెట్టాలని స్పష్టం చేశారు. డీఆర్ఓ వ్యవహారం పై కూడా అనేక ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. భవనాల కూల్చివేతల నుంచి భూ రికార్డుల మార్పుల వరకు ప్రభుత్వ నిబంధనలు పాటించకపోవడం తీవ్ర సమస్యలకు దారితీస్తుందని హెచ్చరించారు. వ్యవస్థలను వ్యక్తిగతఆదాయాలకోసందుర్విని యోగం చేయడం ఆపాలని, పాత రికార్డులను తారుమారు చేస్తూ అక్రమాలకు పాల్పడే అధికారులు రాబోయే రోజుల్లో తప్పించుకోలేరని తేల్చి చెప్పారు. సామాన్యుడికిభద్రత కలగేలా, హక్కుదారుడు తన భూమి అని ధైర్యంగా చెప్పుకునే వాతావరణం రావాలని, పట్టణంలో జరుగుతున్న దౌర్జన్యాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

# హజరత్ ఖాదర్ వల్లి ఉరుసు కు టిడిపి ఇన్చార్జి రాజుకు ఆహ్వానం



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం లోని నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ పరిధిలోగల పరువపల్లి రైల్వే కాలనీలో ఉన్న శ్రీ హజరత్ ఖాదర్ వల్లి 134వ ఉరుసు మహోత్సవానికి రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు కుదర్గా కమిటీ అధ్యక్షులు షేక్ కమల్ భాష మరియు వక్స్ బోర్డ్ అన్నమయ్య జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్ మరియు కమిటీ సభ్యులు కలసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 28వ తేదీన గంధం, 29వ తేదీన ఉరుసు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి హాజరు కావాలని చమర్తి జగన్మోహన్ రాజుని కోరడం జరిగిందన్నారు. అందుకు స్పందించిన రాజు తప్పక ఉరుసు కార్యక్రమానికి హాజరవుతానని కమిటీ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తాటి సుబ్బరాయుడు బిజెపి నాయకుడు అది నారాయణ, ఉరుసు కమిటీ సభ్యులు కాలం, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పెనగలూరు రెవెన్యూ అధికారులు కబ్జాలను ప్రోత్సహిస్తున్నారా.....!

- రాజకీయ మద్దతుతో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు,
- ప్రజలు,విలేకరులు ఎన్ని సార్లు అధికారులకు చెప్పిన అధికారులు మౌనం
- అధికారుల మౌనానికి కారణమేమిటి?



**పెనగలూరు, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం ఓబిలి గ్రామ పరిధిలోని ఓబిలి క్రాస్ రోడ్డులో ఆర్ అండ్ బి రోడ్డు పక్కన అక్రమ నిర్మాణాలు ఉధృతంగా కొనసాగుతున్నాయి. గతంలో ఈ కట్టడాలను అడ్డగించిన తహసీల్దార్ గ్రామ సేవకులను కొద్ది రోజులు పర్యవేక్షణకు నియమించినది ఇప్పుడు కట్టడాలు తిరిగి మొదలయ్యాయి. ఈ అక్రమాలను అడ్డుకునే ప్రయత్నంలో రెవెన్యూ అధికారులు విఫలమయ్యారు వీఆర్వోలను, ఓబిలిగ్రామానికిచెందినకబ్జాదారుడునేను ప్రముఖ నాయకులతో మాట్లాడాను అంటూ బెదిరించడం అనుమానాస్పదంగా మారింది. ప్రజల సొత్తైన ప్రభుత్వ రహదారిని ఇలా కబ్జా చేయడమే కాక ఇలా బెదిరించడం వెనక ఎవరున్నారు అని ఓబిలి గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఈ వ్యవహారంలో ఎందుకు మౌనం వహిస్తున్నారని ఎందుకు కబ్జాదారుడుకి నోటీస్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకోలేదు అని ఇకనైనా మేల్కొని ఆర్ అండ్ బి రోడ్డు కబ్జాను వెంటనే ఆపి, అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

– మిట్స్ యూనివర్సిటీలో అవగాహన సదస్సు



**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం వారు ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్మెంట్ సెల్ (ఈడి సెల్) వారి ఆధ్వర్యంలో (ఎంట్రప్రెన్యూర్‌షిప్ అండ్ ఇన్నోవేషన్ యాజ్ కెరీర్ అప్పార్చునిటీస్) అనే అంశంపై సోమవారం అవగాహన వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ ఎడ్యుకేటర్ విశాల్ విజయ్ నాయర్,వాధ్వాని ఫౌండేషన్,బెంగళూరు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో విద్యార్థులు ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా కొత్త ఆలోచనలను వ్యాపార అవకాశాలుగా మార్చి పరిశ్రమలను అభివృద్ధి చేసే పారిశ్రామిక వేత్తలుగా ఎదగడం అత్యంత అవసరమన్నారు. సృజనాత్మక ఆలోచనలు, ఆవిష్కరణాత్మక దృక్పథం,రిస్క్ తీసుకునే ధైర్యం మరియు సరైన ప్రణాళిక ద్వారా యువత దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించగలదని సూచించారు.ఒక ఆలోచనను విజయవంతమైన ఉత్పత్తి లేదా సేవగా మార్చే ప్రక్రియలో దృష్టి,వ్యూహం,పట్టుదల,పరిశ్రమలతో కోలాబరేషన్ వంటి అంశాలు అత్యంత ముఖ్యమని వివరించారు.అలాగే పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఎన్.బి.ఎం.ఎస్.ఎంఈ,కేవీఐ సి,ఎన్ ఎస్ఐసి,ఎన్ఎస్ఐఈడిబి వంటి పథకాల ద్వారా స్టార్ట్-అప్‌లు,ఇన్నోవేషన్ ప్రాజెక్టులు యువ పారిశ్రామిక వేత్తలకు అవసరమైన ఆర్థిక సహా యం, మెంటరింగ్‌బిజినెస్‌డెవలప్మెంట్ సపోర్ట్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.విద్యార్థులలో ఉన్న ఆలోచనలను వాస్తవికతగా మార్చి కొత్త స్టార్ట్-అప్‌లుగాఅభివృద్ధిచేయడమే భవిష్యత్తులో అత్యుత్తమ కెరీర్ అవకాశమని,ఈ ప్రయాణం సమాజ అభివృద్ధి దేశ పురోగతికి దోహదం చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలోడీన్-అకాడెమిక్స్‌డాక్టర్ రామకే. కొమరగిరి,విభాగాధిపతిడాక్టర్ఎస్. భాస్కరన్, ఈ.డి సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ కే.శిరీష, కో-ఆర్డినేటర్స్‌డాక్టర్‌బి.ప్రవీణ్ కుమార్, పి.మొహమ్మద్ రిజవాన్‌అలీ,అధ్యాపకులువిద్యార్థులు పాల్గొన్నారు.



# పెనగలూరు మోడల్ స్కూల్ విద్యార్థినికి అద్భుత అవకాశం



**పెనగలూరు,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థినికి అద్భుత అవకాశం 26న అమరావతిలో జరిగే మాక్ అసెంబ్లీ, లో పాల్గొనే అవకాశం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు కొందరు విద్యార్థులకు ఈ అవకాశం దక్కింది అసెంబ్లీలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై అవగాహన పెంచే ఈ కార్యక్రమం రాష్ట్రప్రభుత్వంతీసుకుందిఈ కార్యక్రమానికి పెనగలూరు ఏపీమోడల్‌స్కూల్‌నుంచి షేక్ నూర్ ఆయీషా ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సాహజ బ్లేస్సి తెలిపారు.

# వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి: సిఐటియు

రాజంపేట సబ్ కలెక్టర్ఆఫీస్ వద్ద ధర్నా



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్,వీఆర్ఏ, గ్రామ సేవకులు సమస్యల పరిష్కరించాలని సోమ వారం ఉదయం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాజంపేట సబ్ కలెక్టర్ ఆఫీసు వద్ద సిఐటియు ఆధ్వర్యంలోధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులకు హాజరైన వీఆర్ఏ సంఘం, జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, చిట్వేల్ రవికుమార్, మాట్లాడుతూ,రాష్ట్రంలో వీఆర్ఏలు దాదాపు 19500,మంది గౌరవ వేతనంతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తుందని ,గత ప్రభు త్వంలో వేతనాల పెంచుతామని ఒక్క రూపాయి కూడా పెంచకపోగా, పోరాడి సాధించుకున్న డి ఎ, 300 రూపాయలు రికవరీ చేసిందని, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, 18 నెలలైనా వేతనాలు గాని, సమస్యలు పరిష్కరించకపోగా, అదన పనులు చేస్తూ, నైట్ డ్యూటీలు, రీసర్వేర్లు, పని చేయించు కుంటూ రెవెన్యూ అధికారులు అదనపు పనులు చేస్తున్నారు అన్నారు. తమకు వచ్చే పదివేల 500 లో, పెట్రోల్, భోజనాలకు, ఖర్చు చేసుకోవాల్సి వస్తుందన్నారు. అక్రమ డ్యూటీలు, నైట్ వాచ్ మెన్, అటెండర్ , డ్రైవింగ్ , పనులను, వీఆర్ఏల తో, చేయించుకుంటున్నా రన్నారు.తెలంగాణ మాదిరి,పేస్కేల్అమలుచేయాలని,వాచ్మెన్లు, డ్రైవ ర్లు, అటెండర్లు, జూని యర్ అసిస్టెంట్లు, వీఆర్వో ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏల ప్రమోషన్ల కోసం 20 శాతం ఉన్న కోటాని 70 శాతానికి పెంచాలని కోరారు. మదనపల్లిలో, వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇచ్చారని, రాజంపేట డివిజన్లో కూడా ప్రమోషన్లు ఇవ్వాలని గతంలో సబ్ కలెక్టర్ ఇచ్చిన హామీ ఇంకా అమలు చేయలేదనిఆందోళన వ్యక్తం చేశారు. నామినేలుగా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలనే డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ వీఆర్ఏ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, కొరముట్ల సుధాకర్ మాట్లాడుతూ వీఆర్ఏలకు గౌరవ వేతనంతో పార్ట్ టైం పనిచేస్తుంటే పూర్తి కాలం పనిచేయాలని పని భారం పెంచుతున్నారని వెంటనే అటువంటి అదన పనులు చేయించడం మానుకోవాలని కోరారు. అదన పనికి అదనపు వేతనం ఇవ్వాలని కోరారు. ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావనకి వినతిపత్రం ఇవ్వడం



జరిగినది. ఆ మాట్లాడుతూ గతంలో మీరు ధర్నా చేసిన సందర్భంగా అప్పుడు మీరిచ్చిన ఫిర్యాదు మేరకు, మదనపల్లి నుంచి ప్రమోషన్లు ఇచ్చిన జీవో తెప్పించుకున్నానని ఉమ్మడి జిల్లా కడప జిల్లాకలెక్టర్ కి రిపోర్టు పంపడం జరిగిందని తిరిగి మరల రిపోర్ట్ చేస్తానని హామీ ఇచ్చింది. మిగతా విషయాలు ప్రభుత్వాన్ని పంపుతానని తెలిపారు. గ్రామ సేవకులసమస్యలు పరిష్కారం కాకుంటే భవిష్యత్తులోపెద్దఎత్తునఉద్యమిస్తామని ప్రభు త్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం, జిల్లా అధ్యక్షులు మోడీ ప్రసాదు, జిల్లా ప్రధాన కార్యదర్శి, కొరముట్ల సుధాకర్, డివిజన్ కార్యదర్శిమధు,మల్లీ,బి.సుబ్బరాయుడు, చక్రపాణి, తిరుపాల్,నరసింహులు,పెంచలయ్య, రెడ్డిపల్లి శివయ్య,వెంకటయ్య, రత్నమ్మ , హరీష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్, జిల్లా కార్యదర్శి బివి రమణ , ఆనిమేటర్ల వివో ఏ ఆనిమేటర్ల జిల్లా సహాయ కార్యదర్శి,నగిరిపాటిఆనంద్,పాల్గొన్నారు.

## జెయన్‌టీయూ వర్కర్స్‌ను ఆప్కాస్‌లో కొనసాగించాలి

సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు రామాంజులు




**కలికిరి మేజర్‌న్యూస్:** జె యన్ టీ యూ నందు పని చేస్తున్న వర్కర్స్ ను ఆప్కాస్‌లో కొనసాగించి ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ. రామాంజులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక జె యన్ టీ యూ లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆప్కాస్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్( సీఐటీయూ) ఆధ్వర్యంలో ప్రిన్సి పాల్ యం. వెంకటేశ్వరావుకు అందజేశారు.అనంతరం విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ కలికిరి జె యన్ టీ యూ నందు ఆప్కాస్ లో పనిచేస్తున్న వర్కర్స్ పట్ల యాజమాన్యం దంద్వ వైఖరి విడనాడాలని జె యన్ టీయూలో వారికి సకాలంలో వేతనాలు రాలేదన్నారు.ఉద్దేశ్యం పూర్వకంగానే ఆప్కాస్ రద్దు చేశారన్నారు. నేడు ఏజెన్సీ కి కట్టుబెట్టినా 17,18 తేదీల్లో కూడా వేతనం రాలేదని తెలిపారు. ఈయస్ ఇ పి.యఫ్ పేరుతో వేతనాల్లోకోతలు విధించడం,వాటిని పియఫ్ ఖాతాలలోజమ చేయకపోవడం తో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడం దారుణం అన్నారు. గత నాలుగు నెలల ఈయస్ ఐ, పి యఫ్ బకాయిలు అకౌంట్ లో జమ చేయాలన్నారు. ఏజెన్సీల నుండి ఆప్కాస్ లో చేర్చే వరకు ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు రియాజ్, ఇన్ను, సంధ్య, రవి, ఖాదర్, రమణ,షాహినా,ఎస్టర్, ఆనంద్ బాబు,యోగేష్ కుమార్, విజయ్ పాల్గొన్నారు.

# టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడి ఎంపికపై నారా లోకేష్ దృష్టి



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** గత ఐదు సంవత్స రాలు టిడిపి పార్టీ కోసం 2024 ఎన్నికలలో కూటమి ప్రభుత్వం గెలవాలని ఎన్నోత్యాగాలు, ధర్నాలు బుక్కే మనోహర్ నాయక్ చేశాడు.నారా లోకేష్ గిరిజనుల్లో సరికొత్త నాయకత్వంను తెరమీదకు తెచ్చే ప్రయత్నం జరుగుతున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లా, తంబళ్ళపల్లి నియోజ కవర్గం,పెద్దమండ్యం మండలం,రామా నాయక్ తాండ గిరిజన ప్రత్యేక పంచాయతీకి చెందిన వ్యక్తి తెలుగుదేశం పార్టీలో గిరిజన విభాగం కార్యకర్తల్లో గట్టిగా బలమైన నాయకుడు అందరికీ అందు బాటులో ఉంటూ గిరిజన ప్రజల కోసం సేవల ందించిన టిడిపి పార్టీకి బలమైన నాయకత్వం కలిగిన వ్యక్తి.రాష్ట్రంలో గిరిజన మైదాన ప్రాంతంలో ఎక్కువగా గిరిజనులు ఉన్నారు.మైదా నంలో బంజారా,యానాది, ఎరుకుల,చెంచులు తెగ జాతులు ఉన్నాయి.గిరిజన మైదానంలో ఒక అసెంబ్లీ స్థానం కూడా లేదు,అందుకోసం తెలుగుదేశం పార్టీ నాయకత్వం మైదాన ప్రాంతం రాయలసీమ ప్రాంతంలో గిరిజనులు ఎక్కువగా ఉన్నారు.అందుకోసం రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుని పగ్గాలు బుక్కే మనోహర్ నాయక్ నియమించాలని రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ గిరిజన నాయకులు,పార్టీపెద్దలతోపలుమార్లు విన్నవించడం జరిగింది.టిడిపి పార్టీలో గిరిజన విభాగం మైదానం విభాగం రెండు విభాగాలుగా ఉన్నాయి.గతంలో దొన్నుదొర రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులుగా ఉన్నారు. ఎన్నికల దగ్గర్లో రాష్ట్ర గిరిజన ఏజెన్సీ ప్రాంతానికి దొన్నుదొరకి మైదాన ప్రాంతానికి ధారు నాయక్ కి పార్టీ నియమించడం జరిగింది. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నూతన కమిటీలు నియమించాలని కసరత్తు జరుగు తోంది.అందుకుగాను రాష్ట్రవ్యాప్తంగా గత ఐదు సంవత్సరాలు ఎన్నో ఉద్యమాలు ధర్నాలు పార్టీ కోసం కృషి చేసిన గిరిజన యువ నాయకుడు మనోహర్‌నాయక్ ని రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రెసిడెంటుగా నియమించాలని పార్టీ కసరత్తు చేస్తుంది.మనోహర్ నాయక్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు,రాష్ట్ర మంత్రివ నారా లోకేష్ బాబు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ ని కలవడం జరిగింది.

- బుక్కే మనోహర్ నాయక్‌కి అప్పగిస్తారని చర్చ
- నారా లోకేష్ గిరిజన యువనాయకత్వం దిశగా ఆలోచన
- రాష్ట్రంలో గిరిజన నాయకత్వం బలపరచడానికి సమర్థవంతమైన నాయకుడు
- దొన్నుదొర మరియు ధారునాయక్ సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పనిచేశాడు



## ఈనెల 29న అయ్యప్పస్వామి ఆలయంలో పడిపూజ

– ఉత్సవ కమిటీ సభ్యులు వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం అయ్యప్ప నగర్ నందు గలశ్రీఅయ్యప్ప స్వామి దేవస్థానంలో ఈనెల 29న కేరళ అయ్యప్ప దేవస్థానం ప్రధాన అర్చకులు మనోజ్ తంత్రి ఆధ్వర్యంలో పడిపూజ మహోత్సవం, స్థానిక శాసనసభ్యులు,జిల్లా మంత్రి సహకారాలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 16 నుంచి జనవరి 14 వరకు అన్నదాన కార్యక్రమం, అలాగే ఈనెల 28న గణపతి హోమం,భగవతి సేవ,కలశాభిషేకం,29న పడిపూజ ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.కావున ఈ కార్యక్రమాలకు భక్తులు,పుర ప్రజలు తరలివచ్చి అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సుధాకర్ నాయుడు,రమణ రావు,భగవాన్,హేమంత్,మహేష్,ఆనంద నాయుడు, శివమూర్తి, బాలకృష్ణ, దంకనాచారి,భగవాన్,అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## ఎస్టియు ఉపాధ్యాయ నూతన కార్యవర్గం ఎంపిక

**వీరబల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం ఎస్టియు ఉపాధ్యాయనూతనకార్యవర్గంఎంపికకావడంజరిగింది. మండల అధ్యక్షుడుగా తాటిగుట్ల సుధాకర్ రెడ్డిని, జనరల్ సెక్రటరీగా రఘు ప్రసాద్, ఆర్థిక కార్య దర్శిగాచంద్రమౌళి జిల్లాకౌన్సిలర్స్‌గా రామాంజులు రెడ్డి, కృపాకర్ నాయుడు, ధర్మారెడ్డి,విజయ్‌కుమార్‌రెడ్డి,సుబ్బారెడ్డిలనుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యాయ నూతన కార్యవర్గ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సుధాకర్ రెడ్డి మాట్లాడుతు ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడతానని పేర్కొన్నారు. నూతన అధ్యక్షుడు సుధాకర్ రెడ్డిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

### వీరబల్లి మండలం STU నూతన కార్యవర్గం


మండల అధ్యక్షులు


జనరల్ సెక్రటరీ


ఆర్థిక కార్యదర్శి

# శ్రీరామ్ చినబాబుని కలిసిన తంబళ్లపల్లె టిడిపి నాయకులు

– అన్నివిధాల అండగా ఉంటానని యువనాయకుడి హామీ

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం టీడీపీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబుని మదనపల్లి పట్టణం,నీరుగట్టువారిపల్లిలోని ఆయన స్వగృహంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా పలు సమస్యలను శ్రీరామ్ చినబాబు దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి చాలామంది కష్టపడి పనిచేశారని, వారికి తగిన న్యాయం జరగడం లేదన్నారు.పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకులు,కార్యకర్తలు ఆవేదనను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని సూచిం చారు.అనంతరం శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ నాయకులు,కార్యకర్త లకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వారికి భరోసా కల్పించారు.పార్టీ కోసం



కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానన్నారు. తం బళ్లపల్లినియోజకవర్గంపరిస్థితులనుసీఎంచంద్రబాబునాయుడు, యువ మం త్రి నారాలోకేష్‌బాబులదృష్టికితీసుకెళ్లిచక్కదిద్దేందుకుతనవంతుకృషిచేస్తాన న్నా రు. తెలుగుదేశంపార్టీఅంటేక్రమశిక్షణకుమారుపేరన్నారు. అదేవిధంగా కూటమి ప్ర భుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలనుప్రజల్లోకితీసుకెళ్లాలని సూచించారు.

సూర్య www.suryaa.com

# తరతరాలుగా ఉన్న మాదిగల భూములను ఆన్లైన్ చేయండి



మాదిగ దళ పోరాట సమితి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు వేలూరు పురుషోత్తము

**గుర్రంకొండ, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండల ఎమ్మార్వోని ఎండిపిఎస్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు వేలూరు పురుషోత్తం, మరియు ఎం డి పి ఎస్ మండలం ఉపాధ్యక్షులు మణికంఠ , గుర్రంకొండ మండలం అరిగెలవారపల్లి మాదిగ ప్రజల భూములు రికార్డు పరంగా ఉన్నా కూడా ఆన్లైన్ చేయడానికి గత 5 సంవత్సరాల నుంచి ఎమ్మార్వో ఆఫీసు చుట్టూ తిరిగిన ఎన్నో అర్జీలు అధిజేరులకు జిల్లా కలెక్టరేట్లో ఎన్నోసార్లు అర్జీలు ఇచ్చిన పేదల సమస్యలను వింటారు తప్ప పరిష్కారం చేయడం లేదనీ, మాదిగ ప్రజల సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేస్తు చిన్నచూపు చూస్తున్నారనీ, డబ్బులు ఉన్నవారికి రాజకీయ నాయకులకు మాత్రమే అధికారులుపనిచేస్తున్నారే తప్ప పేదల సమస్యలను పరిష్కరించడం లేదనీ ,ఎమ్మార్వో ఆఫీసులలో పేదలకు జరిగే అన్యాయాన్ని మాదిగదల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా నాయకుల దృష్టికి తీసుకెళ్లగా సోమవారం గుర్రంకొండ మండలం ఎమ్మార్వో ని కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మార్వో మాట్లాడుతూ వీలైన కాడికి సమస్య పరిష్కరిస్తామని చెప్పడం జరిగినది. అదేవిధంగా మాదిగల సమస్యలు పరిష్కరించని ఎడల అవసరమైతే ఆఫీసుల ముందే కూర్చుని సమస్యలు పరిష్కారం అయ్యే వరకు వెళ్ళమని ఈ సందర్భంగా మాదిగ గల పోరాట సమితి నాయకులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండిపి ఎస్ జిల్లా నాయకులు, మండలం నాయకులు నరసింహులు, లక్ష్మీపతి, రాంబాబు మొదలైన వారు పాల్గొనడం జరిగింది..

# సామూహిక ప్రజా మరుగుదొడ్లును ఏర్పాటు చేయండి




ప్రజా మరుగుదొడ్ల స్థలాలను గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

**పీలేరు,మేజర్‌న్యూస్ :** పీలేరు పట్టణంలో సామూహిక ప్రజా మురుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆర్డిఓకి వినతి పత్రం ఇచ్చి కోరడం జరిగింది. ఈ సందర్భంగా టీయల్ వెంకటేష్ మాట్లాడుతూ పీలేరు పట్టణం అభివృద్ధి చెందుతున్న తరుణంలో వందలాదిమంది నిత్యం వివిధ పనులు పైన పీలేరు పట్టణానికి వచ్చే మహిళలు, వికలాంగులు ,వృద్ధులు , ప్రజా మరుగుదొడ్లు లేకపోవడంతో అనేకఇబ్బందులుపడుతున్నారని ప్రజా మరుగుదొడ్లకు గతంలో కేటాయించిన స్థలాలను కొంత మంది ఆక్రమించుకున్నారని దీనిపైన సమగ్ర విచారణ జరిపి మురుగుదొడ్ల స్థలాలను సర్వే చేసి ప్రభుత్వంస్వాధీనంచేసుకొనిప్రజలందరి సౌకర్యార్థం ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ విషయంపై స్పందించిన ఆర్డీవో వెంటనే ఆర్డబ్ల్యూఎస్ ఈ, డిపిఓని పిలిచి వెంటనే స్థలాలను పరిశీలించి మరుగుదొడ్లు ఏర్పాటు చేసే విధంగా చూడాలని ఆదేశించడం జరిగిందిఈకార్యక్రమంలో రాష్ట్ర దళిత నాయకుడు బండి ఈశ్వర్ మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంకొండ,తంబళ్లపల్లిలో సిపిఆర్ పై అవగాహన



– హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకులు అబూబక్కర్ సిద్ధిక్ వెల్లడి

**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** పీలేరు నియోజకవర్గం,గుర్రంకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు మరియు తంబళ్లపల్లిలో ఐటిఐ కళాశాలలో హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సహకారంతో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రముఖ నిపుణులు రత్న శేఖర్ విద్యార్థులకు సిపిఆర్ పై ప్రథమ చికిత్స వంటి విషయాలపై క్లుప్తంగా వివరించారు.గుండె ఆగిన సమయంలో సిపిఆర్ చేయడం వలన ప్రాణాలు నిలబెట్టే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరు సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్ధిక్ మాట్లాడుతూ ఎంతోమంది సిపిఆర్ పై అవగాహన లేక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని,గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో సిపిఆర్ అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జడ్పి హైస్కూల్ హెడ్మాస్టర్ తకివుల్లా,ఉపాధ్యాయులు జావేద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కమలాకర్, ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ జమీర్,హెల్పింగ్ మైండ్స్ గుర్రంకొండ ఇంచార్జ్ లు మొఖద్దర్,ఆబిద్,సంస్థ సభ్యులు సునీల్,అబ్దుల్లా,నవీన్,తంబళ్లపల్లి ఐటిఐ ప్రిన్సిపాల్ నాగరాజు, అసిస్టెంట్ ట్రైనింగ్ అధికారి అశోక్,లెక్చరర్ చౌదయ్య, హెల్పింగ్ మైండ్స్ సభ్యులు సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# డా. సయ్యద్ రియాజ్ బుఖారికి ప్రతిష్ఠాత్మక 'బెస్ట్ అచీవ్‌మెంట్' అవార్డు

**కలికిరి మేజర్‌న్యూస్:** కలికిరి మండలం, మహల్‌కు చెందిన ప్రముఖ ఉర్దూ విద్వాంసుడు, సుఫీ సయ్యద్ మెహ్మూద్ బుఖారి కుమారుడు డా. సయ్యద్ రియాజ్ బుఖారి కి ఏ.పి ఉర్దూ అకాడమీ తరఫున ప్రతిష్ఠాత్మక 'బెస్ట్ అచీవ్‌మెంట్' అవార్డు ప్రదానం చేయబడింది. విజయవాడలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును మైనారిటీ వెల్ఫేర్‌మంత్రి ఎన్. ఎం. డీ. ఫరూఖ్ , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో అందజేశారు.మహల్‌కు చెందిన డా. బుఖారి ఉర్దూ సాహిత్యం మరియు విద్యా రంగాలలో విశేష సేవలు అందించిన పండితులలో ప్రముఖులు.ఆయనకుఎం.ఏ., బి.ఎడ్., పీహెచ్.డి. పట్టాలు ఉన్నాయి. ఖాన్వాదే షా మీరియా కి అదబీ ఖిద్మత్ అనే విషయంపై పరిశోధన చేసి, 2014లో తిరుపతి ఎస్.వి. యూనివర్సిటీ నుండి పీహెచ్.డి. పొందారు. ప్రస్తుతం ఆయన వాయల్పాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్(ఉర్దూ) గా విధులు నిర్వహిస్తున్నారు. అనేక ఉర్దూ సదస్సుల్లో పాల్గొని, పత్రికలు మరియు ప్రసిద్ధ మాసపత్రికల్లో




పాండిత్యపూర్వక వ్యాసాలు ప్రచురించారు. అతను రచించిన మూడు ప్రసిద్ధ ఉర్దూ గ్రంథాలు: షామీరి ఔలియా (2016)మకాలా–ఏ–మహ్మూద్ బుఖారి (2017)హకీమ్ సయ్యద్ మహ్మూద్ బుఖారి: అర్బాబే ఇల్మో దానిష్ కి నజర్ మే (2018).విద్యా రంగంలో ఆయన అందించిన విశేష సేవలకు గాను 2019లో ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ బెస్ట్ టీచర్ అవార్డు కూడా లభించింది. తాజాగా ప్రకటించిన 'బెస్ట్ అచీవ్‌మెంట్' అవార్డు డా. బుఖారి యొక్క ఉర్దూ భాష, సాహిత్యం మరియు విద్యాసేవలకు ఇచ్చిన గౌరవప్రదమైన గుర్తింపు.ఈ సందర్భంగా డా. సయ్యద్ రియాజ్ బుఖారి మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ నుండి బెస్ట్ అచీవ్‌మెంట్' అవార్డు అందుకోవడం నాకు ఎంతో సంతోషం కలిగించే విషయం. ఈ గౌరవాన్ని అందించిన ముఖ్యమంత్రికి, మంత్రి ఎన్.ఎం.డి. ఫరూఖ్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు. ఉర్దూ సాహిత్యం మరియు విద్యా రంగాలలో నా ప్రయాణం ఎల్లప్పుడూ అభిరుచి, బాధ్యతలతో సాగింది. ఉర్దూ వారసత్వ పరిరక్షణే నా ధ్యేయం. ఈ అవార్డును నా తల్లిదండ్రులు, గురువులు, విద్యార్థులు మరియు నా ప్రయాణంలో నన్ను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ అంకితం చేస్తున్నాను. భవిష్యత్ తరాల కోసం ఉర్దూ భాష అభివృద్ధి దిశగా మరింత కృషి చేయడానికి ఈ గౌరవం నన్ను ప్రేరేపిస్తోంది" అని తెలిపారు.

# క్రికెట్ బెట్టింగ్ రాయుళ్ళు మారకపోతే కఠిన చర్యలు తప్పవు

ఒంటిమిట్ట సబ్ ఇన్స్పెక్టర్ ప్రణయ్ కుమార్ రెడ్డి



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట సోమవారం నాడు ఒంటిమిట్ట మండలంలోని మలకాటుపల్లి. సా లా బాద్ గ్రామాలలో ఎస్ఐ ప్రణయ్ కుమార్ రెడ్డి ప్రజలతో సమావేశమై క్రికెట్ బెట్టింగులు చాలా ప్రమాదమని ప్రజలుమారాలనిలేకపోతేకఠినచర్యలుతప్పవని హెచ్చరించారు అంతేకాకుండా ఆన్లైన్ బెట్టింగ్ రైళ్లపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు. క్రికెట్ బెట్టింగ్లలో ఎంతోమంది యువత తమ జీవితాలను నాశనం చేసుకునే కాకుండా ఉన్న ఆస్తులు డబ్బులు ఇల్లు పొలాలు పోగొట్టుకుని రోడ్డున పడడమే కాకుండా ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. అటువంటి వారి వలన వారి కుటుంబ సభ్యులకు సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది క్రికెట్ బెట్టింగులు మానేయడం వలన మీతో పాటు మీ కుటుంబాలు మీ స్నేహితులు బాగుపడతారని ఆయన అన్నారు.



# ఎంపీడీవో నాగిరెడ్డి గుంజనేరు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరులో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పాపనాశం డ్యాం పూర్తిగా నిండింది. ఈక్రమంలో డ్యాంగేట్లు తెరిచారనిగుంజనేరు పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోడూరు నుండిరెడ్డివారిపల్లెకుపోయే ప్రజలు జాగ్రత్తతీసుకోవాలనిరైల్వేకోడూరు ఎంపీ డీవో నాగిరెడ్డిసూచించారు.స్థానికఅధికారులు ముందస్తుచర్యలుతీసుకోవాలని ఆదేశించారు.

# ఆగిన గుండెకు సిపిఆర్ తో ఊపిరి పోయచ్చు..

డాక్టర్ రమేష్ నాథ్

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** అత్యవసర సమయంలో గుండె ఆగిన వ్యక్తికి సిపిఆర్‌తో ఆగిన గుండెకు ఊపిరి పోయాలని డాక్టర్ రమేష్ నాథ్ పిలుపునిచ్చారు. సోమవారం ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో సి పి ఆర్ పై అవగాహన కల్పించారు. లింగుట్ల రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ రత్న శేఖర్ విద్యార్థులకు సిపిఆర్ పై ప్రథమ చికిత్స మనిషి రూపంతో ప్రాక్టికల్ గా సిపిఆర్ చేసి క్షుణ్ణంగా వివరించారు. గుండె ఆగిన సమయంలో సిపిఆర్ చేయడం వలన ప్రాణాలు నిలబెట్టే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరూ సి పి ఆర్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబకర్ సిద్దిక్ మాట్లాడుతూ ఎంతోమంది సిపిఆర్ పై అవగాహన లేక ప్రాణాలు కోల్పోయారని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సిపిఆర్ అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ నాగరాజు, అసిస్టెంట్ ట్రైనింగ్ అధికారి అశోక్, లెక్చరర్ చౌడయ్య, హెల్పింగ్ మైండ్స్ సభ్యులు సిరాజ్, సునీల్, అబ్దుల్లా, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# కూలడానికి సిద్ధంగా ఉన్న కళాశాల భవనం

- దశాబ్దాలగా పాత భవనం లోనే చదువులు
- ఎప్పుడు కూలుతుందో అన్న భయం లో విద్యార్థులు
- ఈ కళాశాలపై ఎంతుకు అధికారులకు చిన్న చూపు
- ఉమ్మడి జిల్లా లో రెండవ జూనియర్ కళాశాల ఇది.
- దిన స్థితిలో ఉన్న కళాశాల పరిస్థితి
- ప్రమాదం జరిగితే అధికారులు స్పందిస్తారో ఏమిటో..?





**నందలూరు మేజర్ న్యూస్:** ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజక వర్గంలో 1982 లో అప్పుడు ఉన్న రెండవ జూనియర్ కళాశాల లో ఒక్కటి నందలూరు మండలం నందు ఉన్నది. తాటి చరిత్ర కలిగిన ప్రభుత్వ కళాశాల నేడు కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నది. దశాబ్దాల చరిత్ర కలిగిన జూనియర్ కళాశాల నేడు విద్యార్థుల భవిష్యత్తు ను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ఉన్నది అంటే ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు కళాశాల కు సొంత భవనాలు లేక ప్రభుత్వ పాఠశాల కొన్ని కొన్ని భవనాలు ను కళాశాలలో ఉపయోగించు కుంటూ కాలం గడుపుకుంటున్నారు. కాలక్రమేనా పాఠశాలకు నాడు నేడు కింద నిధులు రావడం పాఠశాలల్లోని పాద భవనాలను మెరుగుపరిచి విద్యార్థులకు అందుబాటులో కుదురుచ్చారు అదే గ్రామంలోకళాశాలపరిస్థితి దుర్భంధంగా తయారైం దని చెప్పవచ్చు నాలుగు దశాబ్దాలుగా అతి పురాతనమైనభవనాలలోనేకళాశాల నడుపుకుంటూ కాలం గడుపుతున్న అధ్యాపకులు. ఈ భవనాలు పాచి పట్టి పై కప్పు పేచ్చులు ఊడి పడుతున్న పట్టించుకున్న అధికారి గానీ, నాయకులు గానీ లేరని చెప్పడంలో సందేహం లేదు. గత వైసీపీ ప్రభుత్వంలో నూతన భవన నిర్మా ణానికి నిధులు వచ్చినప్పటికీస్థలసేకరణలోనాయకులు అధికారుల మధ్య సఖ్యత కుదరకపోవడంతో కథ మొదటికి వచ్చింది. గత నెలలో కురిసినటువంటి భారీ వర్షా లకుకళాశాల లోని ప్రయోగశాల మరియు తరగతి గదులుకొన్నిపూర్తిగా శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగాఉన్నాయి. విద్యార్థులుకళాశాలకు వెళ్లాలంటే భయభ్రాంతు లకు గురవుతున్నారు. ఏదైనా భారీగా ప్రమాదం జరిగితే ఇప్పుడు హడావిడి చేయడానికి అధికారులు నాయకులు వస్తారా సమస్యలు ఉన్నప్పుడు పట్టించుకోరా అని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మరోసారి భారీ వర్షాలు కురిస్తే కళాశాల భవనం కోలడం తధ్యమని అక్కడకి వచ్చి పరిశీలించిన ఎవరికైనా అది అర్థం అవుతుందని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. కళాశాలలో కనీస వసతులు కూడా కల్పించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉన్నదా అన్న సందేహం రాకమానదు. ఎంతో చరిత్ర కలిగిన ఈ కళాశాల ప్రస్తుతం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడు తుంది అయినప్పటికీ తమకు సంబంధం లేదు అన్న రీతిలో కళాశాల అధ్యాపకులు కానీ అధికా రులు కానీ ఉన్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమైతుంది . ప్రస్తుతం ఉన్న సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి విద్యార్థుల సమస్యలను వారికి వివరించే పరిస్థితి కూడా కళాశాల అధ్యాపకులకు లేదుమో..? ఎలా ఉంటే మాకేంటి మా జీతాలు మాకు వస్తున్నాయి కదా అన్న ధోరణిలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సమస్యను జటిలం కాకముందే పరిష్కార ధోరణిలో ముందుకు తీసుకుపోవాలని, లేకపోతే పోను పోను కళాశాల అన్నదే మండలంలో కనుమరుగయ్యే అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయని చెప్పవచ్చు. ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిస్థితి దినదిన దండంగా కొనసాగుతూ ఉన్న సంబం ధించిన ప్రిన్సిపాల్ దీనిపై ఎందుకు పై స్థాయి అధికారులపై, నాయకులపై ఒత్తిడి తేవడంలో విఫ్లమవుతున్నారు. ప్రమాదాల సంభ వించిన తర్వాతస్పందించే దానికన్నా ప్రమాదాన్ని గమనించి ముందుఅరికట్టడంఉత్తమమైనది అని మండలం లోని ప్రజలు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యావేత్తలు అంటున్నారు వేచి చూడాలి దీనిపై స్పందించి కళాశాల నూతన భవనాలు నిర్మాణం జరుగుతాయా లేక పాత భవనాలు లోనే కళాశాల కొనసాగించిప్రమాదాలుజరిగిన తర్వాత అధికా రులు, నాయకులు స్పందిస్తారో వేచి చూడాలి....!!

# చెరువులు,కాలువల్లో అక్రమ ఆక్రమణాలపై చర్యలు తీసుకోండి

– జలవనరుల శాఖ మంత్రికి బీవైఎస్ అధ్యక్షుడు పునీత్ ఫిర్యాదు



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి నియోజకవర్గం మరియు పరిసర ప్రాంతాలలోని చెరువులు,బఫర్ జోన్‌లు,నీటి కాలువలు,నీటి ప్రవాహ మార్గాల ఆక్రమణలపై తక్షణమేచర్యలుతీసుకోవాలని బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ కుమార్ సోమవారం జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని కలిసి ఫిర్యాదు చేశారు.?ఈ సందర్భంగా పునీత్ మాట్లాడుతూ ముఖ్యంగా కోమటివానిచెరువు, తట్టివారిపల్లి చెరువు,కురవంక,బాపన కాలువ, స్వామిచెరువు వంటి ప్రధాన నీటి వనరులను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.కోమటివానిచెరువులో బఫర్ జోన్‌తోపాటు నీటి కాలువను సైతం ఆక్రమించారని ఆయన ప్రత్యేకంగా వివరించారు.?ఈ అక్రమ ఆక్రమణల సమస్యపై బహుజన యువసేన తరపున పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ,ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.?అక్రమ ఆక్రమణల వల్ల నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోవడం,నీటి ప్రవాహానికి ఆటంకం కలగడం,ముఖ్యంగా వేలాది మంది రైతులు సాగునీరులేకతీవ్రఇబ్బందులు పడుతున్న సమస్యను ఆయన మంత్రికి వివరించారు.?రైతులు మరియు ప్రజలు ఎదుర్కొంటున్న ఈ తీవ్రమైన సమస్యను విన్నమంత్రి ఎంతో సానుకూలంగా స్పందించారు. సమస్య యొక్క తీవ్రతను వెంటనే గుర్తించి,ఈ ఆక్రమణలపై తక్షణమే విచారణ జరిపి,చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకుఅక్కడికక్కడే సిఫార్సు చేస్తూ ఆదేశాలు జారీచేశారు.బహుజన యువసేన తరపున మంత్రి తక్షణ స్పందనకు మరియు సానుకూల నిర్ణయానికి పునీత్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రహదారి ఆక్రమణను అడ్డుకోవాలి



**పెనగలూరు,మేజర్ న్యూస్** : స్మశానానికి వెళ్లే రహదారిని ఆక్రమణదారుల నుంచి రక్షించాలని యానాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వెలుగు సుధాకర్ కోరారు. పెనగలూరు మండల పరిధిలోని నాయుడు వారి పల్లె యానాది కాలనీ వాసులు సోమవారం రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్ భావనన కలిసి రహదారి ఆక్రమణను అడ్డుకొని తమకు న్యాయం చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వెలుగు సుధాకర్ మాట్లాడుతూ రెండు శతాబ్దాలుగా 80 కుటుంబాల గిరిజనులు ఖాళీగా ఉన్న ప్రభుత్వ పోరంబోకుస్థలంలోరాకపోకలుసాగిస్తూగొర్రెలు, మేకలు, పశువులు మేపు కుంటూ జీవనం సాగిస్తూ ఉండేవారమని అన్నారు. స్మశానానికి కూడా ఏకైక ప్రధానరహదారి అదే కావడంతో తమకు ఆ దారే ఏకైక దిక్కు అని, కొందరు అగ్రవర్ణాలవారురాజకీయ అండతోఆస్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తు న్నారని, ఆక్రమణను అడ్డుకొని నిరుపేదలైన గిరిజనులకు ఆ స్థలాన్ని కేటా యించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంకమ్మ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు మండలం సంస్థాగత కమిటీల ఎంపికపై సమావేశం

– పెద్దమండ్యం మండల టిడిపి అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ వెల్లడి



**పెద్దమండ్యం,మేజర్ న్యూస్** : తెలుగుదేశం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు తంబళ్లపల్లి నియోజకవర్గం, పెద్దమండ్యం మండలానికి సంబం ధించిన అన్ని సంస్థాగత కమిటీల నిర్వహణ కోసం నియోజకవర్గ పరిశీల కులు పొలం రెడ్డి దినేష్ రెడ్డితోపాటు పూల నాగరాజు (ఆర్టీసీ రీజినల్ చైర్మన్) మరియు భీమనేని చిట్టి బాబు (రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి) పెద్దమండ్యం పరిశీలకులు దేవరింటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కమిటీలు వేయుటకు నేడు అనగా మంగళవారం కలిచర్ల వద్ద గల ఎస్వీఎస్ కళ్యాణ మండపం నందు ప్రత్యేక సమావేశం జరుగుతుందని పెద్దమండ్యం మండల టిడిపి అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ పార్టీ సంస్థగత కమిటీలపై పెద్దమండ్యం మండలం సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున పెద్దమండ్యం మండలానికి సంబందించిన 17 గ్రామస్థాయి నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కార్యక్రమా నికి హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# వైకాపా సీనియర్ నాయకుడికి నిస్సార్ అహ్మద్ పరామర్శ

**మదనపల్లె,మేజర్న్యూస్** : వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు,మాజీ మదన పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దుబ్బిగానిపల్లి వెంకటరమణ అనారోగ్యం తో బెంగళూరు నగరం,మణిపాల్ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మదనపల్లి నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ మంగళవారం బెంగళూరుకు వెళ్లి వెంకటరమణను పరామ ర్శించారు.డాక్టర్లతో చికిత్సకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకు న్నారు.మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ వైఎస్సార్సీపీ బలోపేతానికి వెంకటరమణ ఎంతో కృషి చేశారన్నారు.ఆయన త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చి,పార్టీకి సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఆపద వేళల్లో వైఎస్ ఆర్సిపినాయకులు,కార్యకర్తలకుఅండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

